PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 218 | విజయవాడ, మంగళవారం 11 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 11 March 2025 | Rs

చివరి రోజు నలుగురు

- బిజెపి నుంచి సోము వీర్రాజుకు అవకాశం
- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

8

అత్యుత్తమ కెప్టెన్‌గా రోహిత్ శర్మ

- రెండు ఐసిసి ట్రోఫీలు కైవసం

8

అవినీతిని సహించొద్దు

నూరుశాతం ప్రజల సంతృప్తే లక్ష్యం
ప్రభుత్వ పథకాల సమీక్షలో సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ శాఖల్లో అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై అసెంబ్లీలోని తన ఛాంబర్ నుండి సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినీతి జబ్బులాంటిదని ఆయన వ్యాఖ్యానించారు. ఎక్కడి కక్కడ, ఎప్పటి కప్పుడు దానిని కట్టడి చేయాలని సూచించారు. పథకాల అమలులో నూరు శాతం ప్రజా సంతృప్తే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సూచించారు. లబ్దిదారుల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా రెవెన్యూ, ఆస్పత్రులు, దేవాదాయ, మునిసిపల్ శాఖలపై అందిన నివేదికలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పదే పదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పులు చేయాలని ఆదేశిం చారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలని అన్నారు. ఆస్పత్రుల్లో సేవలపై 65 శాతం మంది, మున్సిపల్ సేవలపై 67 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని ఈ సందర్భంగా తెలిపారు. రెవెన్యూశాఖపై సర్వే, అర్జీల పరిష్కారంపై కొంత తక్కువ సానుకూలత ఉందని, వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని తెలిపారు. దేవాలయాల్లో భక్తులపట్ల మర్యాదగా వ్యవహరిం

చాలని, సేవకు వలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణతోపాటు పలు సేవల్లో పనిచేసేందుకు వారిని సిద్ధం చేయాలని తెలిపారు.

వర్క్ ఫ్రం హోమ్‌కు ప్రోత్సాహం

రాష్ట్రంలో వర్క్ ఫ్రం హోం విధానాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సిఎం తెలిపారు. దీని కోసం నైబర్‌హుడ్ వర్కింగు విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. ఇంటి నుండే పనిచేయడంపై వసతులు, అవకాశాలపై దృష్టి సారించి, ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్లు చెప్పారు. 2.68 కోట్ల మందిని సర్వే లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకూ 82.06 లక్షలమందిని సర్వే చేసినట్లు తెలిపారు. వీరిలో 1.72 లక్షలమంది వర్కుఫ్రం హోమ్ విధానంలో పనిచేస్తున్నట్లు తెలిపారని వివరించారు. 20.43 లక్షల మంది ఉపాధి కల్పిస్తే పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని మిగతా 7లో

అంగన్‌వాడీ ఆగ్రహం

ఆంక్షలను అధిగమించి మహాధర్నాకు వేలాదిగా హాజరు • హామీలు అమలు చేయాలని డిమాండ్
మండలిలో నిలదీస్తాం : కెఎస్ లక్ష్మణరావు • భారీగా మోహరించిన పోలీసులు

మహాధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

హామీలు అమలు చేయని ప్రభుత్వాల వైఖరి పట్ల అంగన్‌వాడీల ఆగ్రహానికి ధర్నా చౌక్ వేదికైంది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు), ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఎఐటియుసి), ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) సంఘాల ఆధ్వర్యాన మహాధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి తరలివచ్చిన వేలాదిమంది అంగన్‌వాడీలతో విజయవాడలోని ధర్నాచౌక్ కిక్కిరిసిపోయింది. జిల్లాల నుండే కదలనీయకుండా ప్రభుత్వం ఎక్కడికక్కడ పెట్టిన ఆంక్షలను అంగన్‌వాడీలు అధిగమించారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలంటూ వీరు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. దీంతో ధర్నాచౌక్‌లో భారీ సంఖ్యలో పోలీసులు మొహరించారు. లెనిన్‌సెంటర్‌వైపు రాకుండా బారీకేడ్లు అడ్డుపెట్టారు ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ కార్మికుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నాయని అన్నారు. అంగన్‌వాడీల చారిత్రక సమ్మె సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపిందని, పలు హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయాలని కోరితే చేయడం లేదని అన్నారు. చర్చల సందర్భంగా రాసుకున్న మినిట్స్‌లో ఒక రకంగానూ, అనంతరం ఇచ్చిన జిఓల్లో మరొక రకంగానూ పేర్కొన్నారని తెలిపారు. మట్టి ఖర్చులకు రూ.20 వేలు ఇస్తామని ఒప్పుకున్నారని, జిఓలో మాత్రం రూ.15 వేలు మాత్రమే ఇస్తామని పేర్కొన్నారని చెప్పారు. కార్మికులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఐక్య పోరాటాలు చేయడం ద్వారానే ప్రభుత్వ విధానాలు మార్చవచ్చని అన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమాన్ని అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుయుక్తులు పన్నిందని అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరితే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటో చెప్పాలన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి.ప్రసాదు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మె జరిగిన సమయంలో ఇప్పుడు అధికారంలో ఉన్న వారంతా ప్రస్తుత ముఖ్యమంత్రితో సహా అందరూ శిబిరాల వద్దకు వచ్చారని అన్నారు. నమ్మించి ఓట్లేయించుకున్న తరువాత ఏమీ ఎరుగనట్లు వ్యవహరించడం కూటమి పాలకులకే చెల్లించదని తెలిపారు.

నమ్మించి మోసం చేశారు

అంగన్‌వాడీలను ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందనిఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావమ్మ మాట్లాడుతూ సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను 2024 జులై నుండే అమలు చేస్తామని చెప్పారని, పెంచిన వేతనాలు అగస్టు నుండి పొందొచ్చని చెప్పారని ఇంతవరకు అతీగతి లేదని చెప్పారు. వేతనాలు విషయం తేల్చేవరకూ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు. పైగా ధర్నాకు వస్తున్న వారిపై ప్రభుత్వం బెదిరింపులకు దిగిందని, ఎక్కడికక్కడ అరెస్టులకు పాల్పడిందని పేర్కొన్నారు. ఇటువంటి వాటికి భయపడేది లేదన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాకముందు చెప్పిన మాటకు, ముఖ్యమంత్రి అయ్యాక చెబుతున్న మాటలకు పొంతన లేదని విమర్శించారు. రాష్ట్రంలో అతి తక్కువ గౌరవవేతనంతో అంగన్‌వాడీలు పనిచేస్తున్నారని, అయినా ప్రభుత్వాలకు మిగతా 2లో

బిల్లులు చెల్లించకపోతే
ఎలా బతుకుతాం

- జీతాలందకపోవడంతో అప్పులు చేస్తున్నాం
- చోడవరం సుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల గోడు
- సమస్యలు పరిష్కరించాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి, చోడవరం విలేకరి

'గత సీజన్లో టన్నుకు ఇవ్వాల్సిన రూ.200 ఇవ్వలేదు. ఈ ఏడాది చెరుకు బిల్లు ఒకసారి కూడా చెల్లించలేదు. బండి చెరకును ఫ్యాక్టరీకి తోలడానికి మూడు వేల రూపాయలు ఖర్చవుతున్నాయి. పాల ధరను విశాఖ డెయిరీ తగ్గిస్తోంది. ఇక ఎలా బతకాలి?' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వద్ద చెరకు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన ప్రజా చైతన్య యాత్రలో చోడవరం సుగర్ ఫ్యాక్టరీ చెరకు యార్డులో రైతులతోనూ, ఫ్యాక్టరీలో కార్మికులతోనూ వి.శ్రీనివాసరావు మాట్లాడి వారి సమస్యలను అడిగి

చెరుకు యార్డులో బండిని నడుపుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

తెలుసుకున్నారు. 'ఫ్యాక్టరీ నడిస్తే రైతులకు మంచిది. వేసిన చెరకు దాసుకోలేం. ఇదే మాకు ఆధారం. బిల్లులు చెల్లించకపోతే ఎలా బతకాలి' అని గాంధీగ్రామ్‌కు చెందిన రైతు శ్రీనివాసరావు అన్నారు. 'మూడు నెలల నుంచి జీతం అందకపోవడంతో అప్పు చేస్తున్నాం' అని కాంట్రాక్టు కార్మికుడు ముసలి నాయుడు వాపోయారు. ఆరు మిషన్ల దగ్గర ఆరుగురు కార్మికులు పనిచేయాల్సిన చోట ఇద్దరితో చేయించడంతో ఒత్తిడికి గురవుతున్నామని కార్మికులు తెలిపారు. రైతులు శిలపరశెట్టి శ్రీనివాసరావు, దాడి అప్పారావు, సోమునాయుడు మాట్లాడుతూ పాత బకాయిలు, సరఫరా చేసిన చెరకు బిల్లు ఒక రూపాయి చెల్లించలేదన్నారు. ఫ్యాక్టరీ తరచూ ఆగిపోవడంతో రోజుల తరబడి పశువులతో మిగతా 7లో

దాతల సహకారంతో
కలెక్టరేట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మంత్రి ఎ.సత్యప్రసాద్

కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కలెక్టరేట్‌ల నిర్మాణానికి దాతల సహకారం తీసు కుంటామని ప్రభుత్వం తెలిపింది. ప్రశ్నోత్తరాల్లో భాగంగా శాసన సభలో సోమవారం ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ పి4 విధానంలో భాగంగా దాతల సహకారంతో పాటు ఇతర విధానాలను కలెక్టరేట్ల నిర్మాణానికి అధికారులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకుండా ఉండే మేలైన విధానాన్ని ఎంపిక చేసి వీటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా, ప్రతి కలెక్టరేట్‌కు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు గతంలోనే అందాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కలెక్టరేట్లకు రూ.1,434 కోట్ల మేర ఖర్చవుతుందని తెలిపారు.

ప్రణయ్ హత్య కేసులో
సుభాష్ శర్మకు ఉరి

- మిగతా ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా
- నల్లగొండ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు సంచలన తీర్పు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మిర్యాలగూడ పట్టణంలో జరిగిన పెరుమాళ్ల ప్రణయ్ కులదురహంకార హత్య కేసులో సోమవారం నల్లగొండ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు తుది తీర్పు ప్రకటించింది. ఈ కేసులో మొత్తం ఎనిమిది మందిని నిందితులుగా గుర్తించగా.. మారుతీరావు ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్నారు. సుభాష్ శర్మకు మరణ శిక్ష, మిగతా ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా విధించినట్టు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జనవరి 31న అమృత, ప్రణయ్ కులాంతర వివాహం చేసుకున్నారు. కూతురిపై అమితమైన ప్రేమ.. కులాంతర వివాహం ఇష్టంలేని అమృత తండ్రి మారుతీరావు ప్రణయ్‌ను హత్య చేసేందుకు హంతకులకు సుపారీ ఇచ్చాడు. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రి వద్ద మాటు వేసిన నిందితులు ప్రణయ్‌ను అతి కిరాతకంగా చంపారు. దీనిపై మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామి ఫిర్యాదు చేశారు. నిందితులు ఎనిమిది మందిపై అండర్ సెక్షన్ ఎస్302 ఆర్ రెడ్‌విత్ 34, 120(బి) రెడ్ విత్ 109 ఐపిసి) (వి) ఆఫ్ ఎస్‌సి, ఎస్‌టి /ఎస్‌టి (పిఒఎ) యాక్టు 1989 , సెక్షన్ 25 (ఐఎన్‌ఎ) అండ్ 27 (3) ఆఫ్ అండ్ ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్ 1959 కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి కోర్టులో పోలీసులు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఐదేళ్ల పాటు వాదోపవాదాల అనంతరం నిందితుల్లో మారుతిరావు బెయిల్‌పై బయటకు వచ్చి 2020లో హైదరాబాద్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సుభాష్ శర్మకు ఉరి శిక్ష, మహమ్మద్ అస్గర్ అలీ, మహమ్మద్ అబ్దుల్ బారి, మహమ్మద్ అబ్దుల్ కరీం, తిరునగరి శ్రవణ్, సముద్రాల శివ, ఎంఎ నిజాంకు జీవిత ఖైదు విధిస్తూ సోమవారం కోర్టు తుది తీర్పును వెలువరించింది. ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పు సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ తీర్పును ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ స్వాగతించారు.

పర్యాటకం కోసం సిఆర్‌జడ్
నిబంధనలు సడలిస్తాం

- మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తీర ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధికి సిఆర్‌జడ్ నిబంధనలు అడ్డుగా ఉన్నాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వాటిని సడలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా శాసనసభలో సోమవారం ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై కందుల దుర్గేష్ మాట్లాడుతూ సిఆర్‌జడ్ నిబంధనల వల్ల విశాఖ తీర ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోదని చెప్పారు. ఆ ప్రాంత శాసన సభ్యులు ఈ విషయాన్ని సభాపతి దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. సముద్ర ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిఆర్‌జడ్ నిబంధనల్లో మార్పులు తీసుకురావాలని నిర్ణయించినట్లు చెప్పారు. తీరంలో ఉన్న ఇతర ప్రాంతాల్లోను పర్యాకట అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానంగా... కృష్ణాజిల్లా ఘంటసాలలో చేపట్టిన శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకంలో భాగంగా రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం రైతులకు అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. సభ్యుల ప్రశ్నకు సమాధానమిస్తూ... రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం నుంచి భూమి లేని సాగుదారులందరికీ కూడా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి చెప్పారు.

'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి గత ప్రభుత్వం రూ.119.11 కోట్లు ఖర్చు చేసిందని సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. వివిధ శాఖల నుంచి రూ.119.19 కోట్లు కేటాయించిందని, ఈ మొత్తంలో స్పోర్ట్ శాఖ నుంచి 37.63 కోట్లు, ఆర్ అండ్ బి శాఖ నుంచి రూ.38.55 కోట్లు, జిల్లా కలెక్టర్ల ఖాతాల నుంచి రూ.40.93 కోట్లు చొప్పున ఖర్చు చేసినట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో 2024 జూన్ నాటికి 2,221.60 కోట్లు బకాయిలు ఉన్నాయని, ఈ మొత్తంలో ఇప్పటి వరకూ రూ.1,745.60 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆరోగశ్రీ సేవలు నిలిపివేయడం వాస్తవం కాదన్నారు.

చావలేక బతుకుతున్నాం

- హామీలేగానీ తరలించడంలేదు
- ప్రజా చైతన్య యాత్రలో వి.శ్రీనివాసరావు వద్ద తాడి గ్రామ మహిళల ఆవేదన

2

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయొద్దు

- పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి
- రైతు రుణ విమోచన చట్టం అమలు చేయండి : వడ్డే శోభనాద్రీశ్వరరావు

8

ఎన్ఇపి, త్రిభాషా విధానం, డీలిమిటేషన్‌పై
దద్దరిల్లిన ఉభయ సభలు

- ప్రతిపక్షాల వాకౌట్

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

నూతన విద్యా విధానం (ఎన్ఇపి), త్రిభాషా విధానం, డీలిమిటేషన్ అంశాలపై పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. లోక్‌సభలో ఎన్ఇపి, త్రిభాషా విధానంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేయగా, రాజ్యసభలో డీలిమిటేషన్‌పై ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ రెండోవిడత సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ధర్మేంద్ర ప్రదాన్ తమిళనాడులోని డిఎంకెపై విమర్శలు చేయడంతో ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశాయి. డిఎంకె, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు

నిరసనకు దిగడంతో 30 నిమిషాల పాటు సభ వాయిదాపడింది. పిఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం శ్రీ) పథకంపై అడిగిన ఒక ప్రశ్నకు.. తమిళనాడు ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తోందని ధర్మేంద్ర ప్రధాన్ తప్పుబట్టారు.



ఎంఒయుపై సంతకం చేసేందుకు మొదట అంగీకరించిన తమిళనాడు ప్రభుత్వం ఇప్పుడు వైఖరి మార్చుకుందన్నారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌సహా పలు బిజెపియేతర రాష్ట్రాలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయన్నారు. ఈ పథకంపై ఎంఒయుపై సంతకాలు చేయడానికి మరో 20 రోజులు మాత్రమే గడువు ఉందని చెప్పారు. తమిళనాడు విద్యార్థుల సంక్షేమం పట్ల డిఎంకెకు నిజాయితీ లోపించిందని, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. 'భాషాపరమైన అవరోధాలు కల్పించడం ఒక్కటే వారి పని. వాళ్ల రాజకీయాలతో రాద్ధాంతం చేస్తున్నారు. అది అప్రజాస్వామికం, అనాగరికం' అని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకం అవగాహన ఒప్పందంపై సంతకం చేయాలని, అలా చేస్తే ఎన్ఇపి-2020ని అమలు చేస్తుందన్నారు. ప్రతిగా కేంద్ర ప్రభుత్వం నిధులి స్తుందని పేర్కొన్నారు. దీంతో డిఎంకెతోసహా ప్రతి పక్షాలు ఒక్కసారిగా పోడియం వద్దకు దూసుకొచ్చి ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి, మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తాయి. దక్షిణాది రాష్ట్రాలను బలిపశువులను చేయొద్దంటూ నినాదాలతో సభ దద్దరిల్లింది. దీంతో సభలో తీవ్రగందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు. అనంతరం డిఎంకె ఎంపీ కనిమొళి మాట్లాడుతూ మంత్రిపై హక్కుల తీర్మానం ప్రవేశపెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం మిగతా 7లో

గృహ లబ్ధిదారులకు అదనపు సాయం

- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్సి, ఎస్టి, బిసి గృహ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేసేందుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది.ఎస్సి,బిసి లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టిలకు రూ.75వేలు, పివిటిజిలకు రూ.1లక్ష చొప్పున అందనుంది. ఇందుకు సంబంధించిన జివో 9ను గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ సోమవారం విడుదల చేశారు. ప్రభుత్వం అందించే యూనిట్ ధర రూ.180లక్షలకు అదనంగా ఈ సహాయం అందనుంది. పిఎంఎవై(అర్బన్) బిఎల్సి-1.0, పిఎంఎవై(గ్రామీణ్)-1.0, పిఎం జన్మన్ పథకాల కింద ఇప్పటికే గృహాలు మంజూరైన లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం వర్తిస్తుంది. ఈ సాయంతో పాటు సున్నా వడ్డీపై రూ.35వేల వరకు రుణ సౌకర్యం, ఇసుక కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక రవాణ చార్జీల కింద రూ.15వేలు అందిస్తామని పేర్కొన్నారు.

టీమిండియాకు శాసనసభ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫిలో విజేతగా నిలిచిన టీమ్ ఇండియాను రాష్ట్ర శాసనసభ అభినందించింది. సోమవారం ఉదయం ప్రారంభమైన సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ విషయాన్ని ప్రస్తావించారు. మూడోవసారి ఈ ట్రోపిని భారత జట్టు గెలుపొందిందని ఆయన చెప్పారు. జట్టు కెప్టెన్‌కు, సభ్యులకు శాసన సభ, సభ్యులు, రాష్ట్ర ప్రజల తరుపున అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు.

పోసానికి బెయిల్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు చేస్తూ నరసరావుపేట ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి రెడ్డి ఆశీర్వాదం పాల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కొక్కరు రూ . పది వేలు పూచికత్తు చొప్పున ఇరువురు జామీన్ సమర్పించాల్సి ఉంటుందని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. పిటి వారెంట్ పై అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలు నుంచి ఈనెల మూడున నరసరావుపేట 2వ పట్టణ పోలీసులు నరసరావుపేట కోర్టుకు పోసానిని తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించారు. గుంటూరు జిల్లా జైలుకు రిమాండ్ తరలించగా అక్కడి నుంచి కర్నూలు పోలీసులు కర్నూలు జిల్లా జైలుకు తరలించారు. పిటి వారెంట్‌పై కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడ భవానీపురం పోలీసులు ఇటీవల విజయవాడకు తరలించారు. తిరిగి విజయవాడ నుంచి కర్నూలు తరలించారు. ప్రస్తుతం పోసాని కృష్ణమురళి కర్నూలు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

సవరణ

సోమవారం నాటి పత్రిక మొదటిపేజీలో 'సిపిఐ(ఎం)పై ఎందుకీ అక్కసు?' ఐటెమ్‌లో 'సొంత ఫైళ్లు తిరగేయండి సార్' సబ్ హెడింగ్‌లో రెండవ పేరాలో ఆరవ లైన్‌ను 'జీఓ 1కు వ్యతిరేకంగా పోరాడింది ఎవరు?' అని చదువుకోగలరు. పొరపాటుకు చింతిస్తున్నాము.

ఆ సిసిటివి ఫుటేజీలను భద్రపర్చండి

- వంశీ కేసులో హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

వైసిపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై నమోదు చేసిన కేసుకు సంబంధించి పటమట పోలీస్ స్టేషన్‌లోని సిసిటివి ఫుటేజీని భద్రపరచాలని హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి 15వ తేదీ వరకు పోలీస్ స్టేషన్ లోపల, ఆవరణలోని సిసిటివి ఫుటేజీని భద్రపరచాలని స్పష్టం చేసింది. పటమట పోలీస్ స్టేషన్‌లోని సిసిటివి ఫుటేజీని భద్రపరిచేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ వంశీ సతీమణి పంకజశ్రీ పిటిషన్ నేపథ్యంలో పటమట ఎస్‌హెచ్‌ఒకు జస్టిస్ ఎన్.హరినాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

కొత్తగా 950 అంగన్‌వాడీ కేంద్రాలు

- స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా 950 అంగన్‌వాడీ కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నట్లు స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చెప్పారు. శాసనసభలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ గ్రాంట్లపై సోమవారం ఆమె వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 2వేల అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయాయని, గత ప్రభుత్వం ఒక్క దానిని కూడా పూర్తిచేయలేదన్నారు. తమ ప్రభుత్వం వీటిని పూర్తిచేసేందుకు నిధులు కేటాయించిందని, 950 కేంద్రాలను 2-3 నెలల్లోనే ప్రారంభిస్తామన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు.

జిఒ 3కి సమానంగా మరో జిఒ

గిరిజనుల ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగాలు కల్పించే జివో 3కు సమానమైన జివోను మరొకటి తీసుకొస్తామని మంత్రి సంధ్యారాణి చెప్పారు. ఎన్టీఆర్ హయాంలో తీసుకొచ్చిన జివో 3ను సుప్రీంకోర్టు కొట్టేసిందని తెలిపారు.ఆ సమయంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కనీసం రివ్యూ పిటిషన్ కూడా వేయలేదన్నారు.గిరిజనులకు అమలయ్యే 18 రకాల పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిందని, వీటిని మరలా ప్రారంభిస్తామన్నారు.

చావలేక బతుకుతున్నాం

- హామీలేగానీ తరలించడంలేదు
- ప్రజా చైతన్య యాత్రలో వి.శ్రీనివాసరావు వద్ద తాడి మహిళల ఆవేదన

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

'డబ్బున్నోళ్లంతా బయట ఇల్లు కట్టుకొని వెళ్లిపోతున్నారు. లేనోళ్లమంతా ఇక్కడే ఉంటున్నాం. ఫార్మా పరిశ్రమల కాలుష్యంతో చర్మ, ఊపిరితిత్తులు, అల్సర్, కేన్సర్, గుండె జబ్బులు వంటి అనేక సమస్యలతో బాధపడుతున్నాం. రాత్రి నీరు పడితే తెల్లారేసరికిపైన తెట్టులా చేరుతోంది' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముందు అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామ మహిళలు వాపోయారు. ఈ ఊరి మగ పిల్లలకు ఆడపిల్లలను ఇవ్వడం లేదని, ఆడపిల్లలను బయట గ్రామాల మగ పిల్లలు పెళ్లి చేసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా సిటీ కాలుష్య ప్రభావిత గ్రామమైన తాడిలో సోమవారం సాయంత్రం సిపిఎం నాయకులు పర్యటించారు. తాము ఎదుర్కొంటున్న కాలుష్య, ఉపాధి, అనారోగ్య సమస్యలను స్థానిక మహిళలు వి.శ్రీనివాసరావు ముందు ఏకరువు పెట్టారు. ఊరును తరలిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం తప్ప తరలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాణం చేశారు

ఊరును తరలించే బాధ్యత నాదంటూ బండారు సత్య నారాయణ మూర్తి... మాలలో ఉంటూ మందిరంలో ప్రమాణం చేశారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా సమస్య పరిష్కరిం చడం లేదు. 15 ఏళ్ల నుంచి కాలుష్య సమస్యతో బాధపడుతున్నాం. దుర్వాసన భరించలేక సాయంత్రం ఇళ్ల నుంచి బయటకు రాలేక తలుపులు వేసుకొని ఉంటున్నాం. ఆరు నెలల్లో తరలిస్తామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అప్పట్లో హామీ ఇచ్చారు. తరలింపు జరగలేదు' అని గొల్లవిల్లి రత్నం వాపోయారు.

తోలు బొమ్మలా ఆడిస్తున్నారు

'రాంకీ సరఫరా చేస్తున్న నీరు రెండు రోజులు నిల్వ ఉంటే పురుగులు తేలుతున్నాయి. కాలుష్యంతో చెప్పలేని బాధలు పడుతున్నాం. ముసలి వాళ్లే కాదు... చిన్న పిల్లలూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. కంపెనీల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోవడానికి పిల్లలను ఎత్తుకొని పారిపోయిన రోజు ఎవరూ పట్టించుకోలేదు. మేము చెప్పిన సమస్యలు టివిల్లో రానీయకుండా కరెంట్ ఆపేస్తున్నారు. పేపర్లలో రానీయడం లేదు. మేము మోసపోతున్నాం. తోలు బొమ్మలా అడిస్తున్నారు' అని గ్రామానికి చెందిన లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.

తాడి గ్రామంలో స్థానికులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

చావలేక బతుకుతున్నాం

నా కొడుకు గుండె సమస్యతో పుట్టాడు. ఇలా ప్రతి ఇంట్లో రోగులు ఉన్నారు. రోగికే పెడతామా? మేమే బతుకుతామా? గాలి, నీరు కలుషితమవుతుంటే ఎలా బతుకుతాం. కిడ్నీలుపోతే ఎవరిస్తారు? కంపెనీల నుంచి పావలా ఉపయోగం మాకు లేదు. దిక్కుతోచక బతుకుతున్నాం. న్యాయమైన పరిహారం ఇచ్చి మంచి ప్రాంతానికి తరలిస్తేగానీ మా సమస్యకు పరిష్కారం దొరకదని బాలమ్మ అన్నారు.

గ్రామాన్ని తరలించే వరకూ పోరాడాలి : వి శ్రీనివాసరావు

అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తాడి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రాణాంతక కాలుష్యం ప్రజలపై రుద్దుతున్నారన్నారు. తాడిని తరలించకపోతే కంపెనీలు నడపలేని స్థితికి చేరేలా పోరాటం ఉండాలన్నారు.

తాడి ప్రజల న్యాయమైన పోరాటానికి సిపిఎం మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఊరును వల్లకాడులా చేసే నేతలను జైళ్లలో పెట్టాలన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భూములు కోల్పోయిన వారికి, కాలుష్య ప్రభావిత గ్రామాల ప్రజలకు నైపుణ్యాలు నేర్పి ఉద్యోగాలు ఇవ్వొచ్చని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కంపెనీలతో రాజీపడి కొంతమంది నాయకులు ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.శంకరరావు, సీనియర్ నాయకులు నాయనిబాబు, వంజరాపు రమణ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి అప్పు.. రాష్ట్ర రుణ పరిమితిలోకి రాదు

- లోక్‌సభలో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి

న్యూఢిల్లీ బ్యూరో: రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఆంధ్రప్రదేశ్ రుణ పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితికి లెక్కించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. సోమవారం లోక్‌సభలో వైసిపి ఎంపి ఎం.గురుమూర్తి అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. అమరావతి ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటి వరకు ప్రత్యేక సాయం గ్రాంట్స్ కింద రూ.2,500 కోట్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్లు (800 అమెరికన్ మిలియన్ డాలర్లు) చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశామని పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదని చెప్పారు. ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా.. గరిష్టంగా రూ.1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా గ్రాంట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు "కౌంటర్ పార్ట్ ఫండింగ్" సమకూర్చాలని కూడా నిర్ణయించామన్నారు. ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని ఆంధ్రప్రదేశ్ రుణ పరిమితిలో లెక్కించ కూడదని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. రుణం మంజూరు చేసేటప్పుడు రూ పొం దించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగ పర్యవేక్షణ జరుగుతుందన్నారు.

సమస్యలివి... పరిష్కరించండి

- జీరో అవర్'లో ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ నియోజకవర్గాల్లోని వివిధ సమస్యలను శాసనసభ జీరోఅవర్‌లో సోమవారం సభ్యులు ప్రస్తావించారు. వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైల్వే ట్రాక్‌లు దాటడానికి ఆర్ఓబిల నిర్మాణం చేపట్టాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. తన నియోజకవర్గంలో ఐదు చోట్ల వీటి నిర్మాణానికి ప్రతిపాదనలు రైల్వే శాఖకు పంపినట్లు తెలిపారు. వీటికి అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. మొవ్వ డిగ్రీ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియంను పూర్తి చేయాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రభుత్వాన్ని కోరారు. లాండ్ సీలింగ్ చట్టం వచ్చి 50 ఏళ్లయినా, ఇందుకు సంబంధించిన వివాదాలు అపరిష్కృతంగానే ఉన్నాయని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తహశీల్దారు కార్యాలయాలు, ఆర్డిఒ కార్యాలయం శిథిలావస్థకు చేరాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలో మూడు చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని, పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. చిలకలూరిపేటలో మూడు వాగుల్లో గుర్రపుడెక్క వల్ల నీరు ప్రవహించే పరిస్థితి లేదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రభుత్వాన్ని కోరారు.

రెండో రోజూ నిర్బంధాలు... అరెస్టులు

కాకినాడ జిల్లా సామర్లకోట రైల్వే స్టేషన్ వద్ద అంగన్‌వాడీలను అడ్డుకుంటున్న పోలీసులు

నరసాపురంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

- 'విజయవాడ'కు వెళ్లనీయకుండా అంగన్‌వాడీల అడ్డగింత

ప్రజాశక్తి -యంత్రాంగం

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలు, అరెస్టులూ రెండోరోజు కొనసాగాయి. వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ ఉత్తర్వులు సవరించాలని, 42 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో సోమవారం తల పెట్టిన మహాధర్నాకు వెళ్తున్న అంగన్‌వాడీలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. రైళ్లు, బస్సుల్లో వెళ్తున్న వారిని అడ్డుకున్నారు. బస్సుల్లో నుంచి వారిని బలవంతంగా దించారు. విజయవాడకు వెళ్లబోమంటూ కాకినాడలో బలవంతపు సంతకాలు చేయించుకున్నారు. నిర్బంధాలు, అడ్డగింతలను నిరసిస్తూ తహశీల్దార్, ఆర్‌డిఒ, సిడిపిఒ, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీలు నిరసనలు తెలిపారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఏలూరు కొత్త బస్టాండ్, ఏలూరు రైల్వే స్టేషన్లలో అంగన్‌వాడీలను నిర్బంధించడంతో పాటు కలపర్రు టోల్‌గేట్ వద్ద బస్సుల్లో విజయవాడ వెళ్తున్న వారిని బలవంతంగా కిందకు దించేశారు. దీంతో వారు కలపర్రు టోల్‌గేట్ వద్ద బైఠాయించి పోలీసుల చర్యలకు నిరసనగా నినాదాలు చేశారు. కైకలూరు, ఏలూరు రైల్వే స్టేషన్లలో, చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో 60 మందిని పోలీసులు నిర్బంధించారు. సాయంకాలం వారిని విడిచిపెట్టారు. చింతలపూడి బోసుబొమ్మ సెంటర్లో అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. పోలవరంలో ఏటిగట్టు వద్ద మానవహారం చేపట్టి నిరసన తెలియజేశారు. నిడమర్రు మెయిన్ రోడ్డులో నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా సుమారు 300 మంది అంగన్‌వాడీలను పోలీసులు ఎక్కిడక్కడ అడ్డుకున్నారు. నిర్బంధాన్ని నిరసిస్తూ నరసాపురం స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకూ కళ్లకు నల్లగుడ్డ కట్టుకుని నిరసన ర్యాలీ నిర్వహించారు. పాలకొల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో జాతీయ రహదారిపై బస్సులను తనిఖీ చేసి అంగన్‌వాడీలను బలవంతంగా కిందకు దించి చేబ్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌లో, కాకినాడ జిల్లా అన్నవరం, సామర్లకోట, కాకినాడలో పోలీసులు అడ్డుకున్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లతో సమావేశం పేర తీసుకొచ్చి నిర్బంధించారు. విజయవాడకు వెళ్లబోమంటూ వారి నుంచి బలవంతంగా సంతకాలు చేయించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా కాకినాడలో అంగన్‌వాడీలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. శ్రీకాకుళంలో వాంబే కాలనీ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒలకు, తహశీల్దార్‌కు వినతిపత్రాలను అందజేశారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని కడప, జమ్మలమడుగు, రైల్వేకోడూరు, సుండుపల్లెలో ఆర్‌డిఒ, సిడిపిఒ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. చిత్తూరులో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్వేటినగరంలో ఐసిడిఎస్ కార్యాలయం నుంచి మండల కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతపురం టవర్‌క్లాక్ వద్ద ఆందోళన చేపట్టారు. నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.

అనంతపురం టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు,సిఐటియు నాయకులు

అంగన్‌వాడీ ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

కనికరం లేదన్నారు. ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) రాష్ట్ర కార్యదర్శి వి.ఆర్.జ్యోతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కనీస స్పందన లేదని పేర్కొన్నారు.ఇదే పద్ధతి అనుసరిస్తే సమ్మె చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పూర్వ కార్యదర్శి రోజా, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, కార్యదర్శులు ధనలక్ష్మి, పిఒడబ్ల్యు నాయకులు పద్మ తదితరులు మాట్లాడారు. ధర్నాకు అంగన్‌వాడీ నేతలు బేబీరాణి, ప్రేమ, భారతి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఎఐటియుసి నాయకులు వెంకటసుబ్బయ్య, ఐఎఫ్‌టియు నాయకులు పోలారి, వెంకటసుబ్బయ్య, రమణ, మోహన్, వెంకట్ పాల్గొన్నారు.

పిడిఎఫ్ సంపూర్ణ మద్దతు : కెఎస్ లక్ష్మణరావు

అంగన్‌వాడీల సమ్మెకు పిడిఎఫ్ తరుపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, వారి సమస్యల పరిష్కారం కోసం మండలిలో తాము చర్చకు వాయిదా తీర్మానం ఇస్తామని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ధర్నాకు హాజరైన ఆయన మాట్లాడుతూ గతంలో అంగన్‌వాడీలు 43 రోజులు సమ్మె చేస్తే ప్రభుత్వం చర్చలు జరిపిందని తెలిపారు. దానిలో రాజకీయాలకు సంబంధం లేదని, చర్చలు ప్రభుత్వ పరంగానే జరిగాయనే విషయాన్ని ఇప్పటి కూటమి పాలకులు గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీలు వారి డిమాండ్ల పరిష్కారం వరకూ పోరాడాలని, ఈ విషయంలో ప్రభుత్వ బెదిరింపులకు ఎవరూ పట్టించుకోవద్దని సూచించారు.

అభివాదం చేస్తున్న నేతలు

ధర్నాలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ఎపిలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాల్సిందే

- విద్యార్థుల ధర్నాకు కెఎస్ లక్ష్మణరావు మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్‌లోనూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు కెఎస్ లక్ష్మణరావు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ తెలంగాణ కేంద్రంగా ఉన్న ఈ యూనివర్సిటీ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పదేళ్ల గడువు ముగిసిందని 2024-25 విద్యా సంవత్సరానికి మన రాష్ట్రంలో అడ్మిషన్లు నిలిపివేసిందన్నారు. దీంతో ఎపిలో విద్యను అభ్యసించాలని భావించిన వేలాది మంది అడ్మిషన్లు పొందలేకపోతున్నారని తెలిపారు. యూనివర్సిటీకి అనుబంధంగా రాష్ట్రంలోని సెంటర్స్‌లో పనిచేస్తున్న దాదాపు 450 మంది రెగ్యులర్, పార్ట్‌టైమ్ ఉద్యోగులకూ జీతాలు సైతం ఆపేశారన్నారు. తెలంగాణ వారికే నోటిఫికేషన్ ఇచ్చారని, ఎపికి అన్ని రకాల సర్వీసులు నిలుపుదల చేశారన్నారు. గత పదేళ్లుగా మన రాష్ట్రంలోని ప్రభుత్వాలు ఈ సమస్యను పట్టించుకోలేదని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించాలనే వారికి, తక్కువ ఫీజుతో విద్యను అందిస్తున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఎపిలో ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మందికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఏటా దాదాపు 30 వేల అడ్మిషన్లు నమోదు అవుతాయన్నారు. దేశంలోనే దూర విద్యా విధానంలో ప్రారంభమైన మొదటి యూనివర్సిటి ఇదేనని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ధర్నాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, సిపిఎం నాయకులు ముత్యాలరావు, వివిధ విద్యార్థి, దళిత, ప్రజా సంఘాల నాయకులు నీలాంబరం, చిన్నా, డేవిడ్ విలియమ్స్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

ఎమ్మెల్సీల భర్తీతో సామాజిక న్యాయం

- మాజీమంత్రి జవహర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల భర్తీ సామాజిక న్యాయానికి అద్దం పడుతుందని మాజీమంత్రి కెఎస్ జవహర్ తెలిపారు. ఎస్సి,ఎస్టి, బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా పైకి ఎదగాలని ఆకాక్షించే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకోసం కష్టపడిన వారిని ఆయన ఎప్పుడూ వదులుకోరని, పార్టీ కార్యకర్తకు మించి పెద్ద పదవి ఉండదన్నారు.

టిడిపి కార్యాలయానికి 'కోడికత్తి' శ్రీను

మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విశాఖపట్నంలో జరిగిన హత్యాయత్నం కేసు బాధితుడు జనుపల్లి శ్రీనివాసరావు అతని కుటుంబంతో కలిసి సోమవారం టిడిపి కార్యాలయానికి వచ్చారు. చంద్రబాబు అందుబాటులో లేకపోవడంతో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను కలిశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి లోకేష్‌ను కలిసి సమస్యను చెప్పుకోగా అధికారంలోకి వచ్చిన తరువాత ఆదుకుంటామని హామీ ఇచ్చారని శ్రీను కుటుంబ సభ్యులు రామయ్యకు తెలిపారు. తమ గోడు సిఎంకు చెప్పుకునేందుకు వచ్చామని తెలిపారు. శ్రీనివాస్ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుందని న్యాయవాది సలీమ్ వివరించారు. అతని కుటుంబ సభ్యులకు ఏదైనా ఉద్యోగం కల్పించి అండగా నిలవాలని కోరారు.

17న వలంటీర్ల సమస్యలపై ధర్నా

- ఎపి గ్రామ, వార్డు వలంటీర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వలంటీర్స్ వ్యవస్థను కొనసాగించాలని, తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఎపి గ్రామ, వార్డు వలంటీర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. వలంటీర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న విజయవాడ అలంకార్ సెంటర్‌లో ఉన్న ధర్నా చౌక్‌లో రాష్ట్ర ధర్నా నిర్వహిస్తున్నామని, వలంటీర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రెండున్నర లక్షల మంది వలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డున పడేసిందని తెలిపారు. ఎన్నికల ముందు టిడిపి ఇచ్చిన హామీ నెరవేరుస్తుందన్న ఆశతో వలంటీర్లు ఎదురుచూస్తున్నారని, వారి ఆశలని అడియాశలు చేసేలా ప్రభుత్వం వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ పెద్దలు ఒక్కొక్కరు ఒక్కో రకంగా వలంటీర్ల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. నా ఆడపడుచులకు అన్యాయం చేయనని చెప్పిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నోరు మెదపడం లేదన్నారు. ఇక ఆ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పుట్టని బిడ్డకు పేరు ఎలా పెట్టాలి అని ప్రశ్నించడం తగదన్నారు. వలంటీర్లకు రూ.10 వేలు వేతనం చెల్లిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసినప్పుడు బిడ్డపుట్టలేదని తెలియదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్న ప్రభుత్వం కొత్తగా రెండున్నర లక్షల మందిని నిరుద్యోగులుగా మార్చిందని విమర్శించారు. 17న విజయవాడలో జరిగే ధర్నాలో వలంటీర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పరిశీలనలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం

- మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ప్రభుత్వం రద్దు చేసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంను పునరుద్ధరించే అంశాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తోందని సాంఘిక సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. శాసనసభలో సాంఘిక సంక్షేమశాఖ గ్రాంట్లపై జరిగిన చర్చకు ఆయన వివరణ ఇస్తూ, గత ప్రభుత్వం ఎస్సిలకు 27 సంక్షేమ పథకాలను నిలిపివేసిందన్నారు. ఇందులో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కూడా ఉందన్నారు. ఎస్సి, ఎస్టి ఇళ్ల నిర్మాణాల కోసం అదనపు బడ్జెట్ కేటాయించామని చెప్పారు.

బిసి ప్రత్యేక రక్షణ చట్టం కోసం చర్చలు: మంత్రి సవిత

బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు బిసి సంక్షేమ శాఖమంత్రి ఎస్ సవిత తెలిపారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి వచ్చే విద్యాసంవత్సరం నుంచి సన్న బియ్యం వినియోగించనున్నామని చెప్పారు. బిసి హాస్టళ్ల మరమ్మత్తుల కోసం ఒక్కో ఎంపి వద్ద రూ. 1కోటి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారని తెలిపారు. ఎంపిలందరికీ లేఖలు రాశామని చెప్పారు. కార్పొరేట్ సోషల్ రెస్పన్స్‌బిలిటీ(సిఎస్ఆర్) ఫండ్స్ కింద నిధులు కేటాయించాలని పార్లమెంట్‌లో ఉన్న పారిశ్రామికవేత్తలకు కూడా లేఖలు రాశామని వెల్లడించారు. అనంతరం మైనార్టీ సంక్షేమశాఖ గ్రాంట్లపై ఆ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరణ ఇచ్చారు. గిరిజన, సాంఘిక, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల డిమాండ్లను శాసనసభ ఆమోదించింది.

నేడు గరిమెళ్ల అంత్యక్రియలు

- పోలీస్ లాంఛనాలతో చేయాలని ప్రభుత్వం ఆదేశం

ప్రజాశక్తి -తిరుమల

టిటిడి ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ అంత్యక్రియలు పోలీసు లాంఛనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు తిరుపతి గోవిందధామంలో అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గరిమెళ్ల భౌతికకాయానికి నివాళి అర్పించిన వారిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ తదితరులు ఉన్నారు. అన్నమయ్య పాట ఉన్నంత వరకూ గరిమెళ్ల మన మధ్యే ఉంటారని ఆరణి శ్రీనివాసులు అన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గిట్టుబాటు ధర కోసం రైతుల ఆందోళన

- అనంతపురం కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ఎదుట రహదారిపై మిర్చిని వేసి నిరసన తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని, మద్దతు ధరతో పంటలన్నింటినీ ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వమే పంటలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి చేపట్టిన రైతుల పాదయాత్ర సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అనంతపురం కలెక్టరేట్ ఎదుట రైతులతో కలిసి ధర్నా చేపట్టారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సిఐటియు నాయకులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, ప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మిరప, పత్తి, పప్పుశనగ, సిడ్ జొన్న పంటలకు గిట్టుబాటు ధరలేకపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి అన్ని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు వి.రామిరెడ్డి మాట్లాడుతూ.. పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా జిల్లా ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విచారకరమన్నారు. అనంతరం కలెక్టర్ వి.వినోద్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వి.శివారెడ్డి, విరుపాక్షి, మధుసూదన్ నాయుడు, రాజారామ్ రెడ్డి, బిహెచ్.రాయుడు, రైతులు పాల్గొన్నారు.

కొండపిలో నిర్వహించిన పొగాకు వేలంలో పాల్గొన్న అధికారులు, వ్యాపారులు

పొగాకు కిలో రూ.280

- నాలుగు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు రీజియన్ పరిధిలోని నాలుగు కేంద్రాల్లో పొగాకు వేలం సోమవారం ప్రారంభమైంది. కిలో పొగాకును రూ.280లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. పొదిలి, కొండపి, ఒంగోలు, కందుకూరు కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్లు జరిగాయి. ఈనెల 19న మిగతా కేంద్రాల్లోనూ వేలం ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒక్కొక్క వేలం కేంద్రానికి 18 నుంచి 20 బేళ్ల వరకూ వచ్చాయి. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.278 పలికింది. నాలుగు కేంద్రాల్లో కలిపి మొత్తం 81 బేళను వ్యాపారులు కొనుగోలు చేశారు. గతేడాది కిలో రూ.230లతో కొనుగోళ్లు ప్రారంభమైంది. రూ.365తో ముగిసింది. కర్ణాటకలో కిలో పొగాకు ధర రూ.300తో ప్రారంభమైంది.

ఇంటర్ ఇన్విజిలేటర్ మృతి

మాధవరావు (ఫైల్)

ప్రజాశక్తి -భీమునిపట్నం (విశాఖపట్నం)

ఇంటర్ పరీక్షల ఇన్విజిలేటర్‌గా వచ్చిన ఉపాధ్యాయుడు మృతి చెందారు. కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ జిల్లా భీమునిప్నటం మండల కేంద్రంలో రేఖవానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా డిబిఎన్ మాధవరావు (55) పనిచేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో సోమవారం ఇన్విజిలేటర్‌గా ఆయన విధులకు హాజరయ్యారు. ఉదయం 7.30 గంటలకు కళాశాలకు వచ్చిన ఆయన ఎఫ్ఆర్ఎస్‌యాప్ ద్వారా అటెండెన్స్ వేసుకున్నారు. ఇన్విజిలేటర్‌గా రూము కేటాయింపునకు లాటరీ ప్రక్రియ ప్రారంభం అవుతుండగా మాధవరావు ఒక్కసారిగా కుప్ప కూలిపోయారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఎస్ రామ్మూర్తి, డిపార్ట్‌మెంటల్ అధికారి వైవి అప్పారావు ఇచ్చిన సమాచారంతో మాధవరావు కుమారుడు అంబులెన్స్‌లో సంగివలసలోని అనిల్ నీరుకొండ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స ప్రారంభించిన కొద్దిసేపటికే పరిస్థితి విషమించి ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఉపాధ్యాయుని మృతితో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఆయన పని చేస్తున్న పాఠశాలలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఎల్‌జి స్మార్ట్‌టివిల్లో 100 ఉచిత ఛానల్స్

న్యూఢిల్లీ: ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ తమ స్మార్ట్ టివిల్లో 100కి పైగా ఛానల్స్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఎలాంటి చెల్లింపులు లేకుండానే వినోదం, మ్యూజిక్, న్యూస్, కిడ్స్, లైఫ్‌స్టైల్ ఛానల్స్‌ను వీక్షించవచ్చని ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ఎండి హాంగ్ జు జియాన్ తెలిపారు. తమ వినియోగదారులకు మరింత వ్యక్తిగతమైన కంటెంట్‌ను తీసుకురావడానికి ఎల్‌జి ఛానల్స్‌ను విస్తరించనున్నామన్నారు.

అదాని హైడ్రో పవర్ ప్రాజెక్టుతో రైతులకు కష్టం

- ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలి
- ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన

శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్ (శ్రీ సత్యసాయి జిల్లా)

శ్రీ సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలంలోని చిత్రావతి ప్రాజెక్ట్ మీద నిర్మిస్తున్న అదాని 500 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ హైడ్రో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్‌తో సమీప గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం నాయకులు అన్నారు. అదాని హైడ్రో ప్రాజెక్టు వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ తాడిమర్రి మండలం పెద్దకొట్ల, చిల్లకొండాయపల్లి గ్రామాల సమీపంలో అదాని సంస్థ నిత్యం పెద్ద ఎత్తున బ్లాస్టింగులు చేస్తుండడంతో పొలాలు దెబ్బతింటున్నాయని, దీంతో భూమి పొరలు దెబ్బతిని భూగర్భ జలాలు అడుగంటుకుంటున్నాయని తెలిపారు. ఏడాది క్రితం వరకు పుష్కలంగా ఉన్న భూగర్భ జలాలు ఇప్పుడు అడగంటి బోర్లన్నీ ఎండిపోతున్నాయన్నారు. తమ పంట పొలాలన్నీ నాశనం అవుతున్నాయని గత మూడు నెలలుగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా అదాని సిబ్బంది పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ సమస్యను పరిశీలించేందుకు అధికారులు అదాని పరిశ్రమ వద్దకు వెళ్తే వారిని లోపలికి అనుమతించడంలేదన్నారు. అదాని పరిశ్రమ చుట్టూ ఉన్న దాడితోట, చిల్లకొండాయపల్లి, పెద్దకోట్ల, గ్రామాల పరిధిలో అరటి, చీనీ, దానిమ్మ, టమోటా, మిరప తోటలన్నీ ఎండిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణం స్పందించి అదాని హైడ్రో పవర్ ప్రాజెక్టు ద్వారా పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ టిఎస్ చేతన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు, హరి, మారుతి, కౌలు సంఘం అధ్యక్షుడు కదిరప్ప, చలపతి, సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- వైసిపి కోఆర్డినేటర్ సజ్జల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

యువత పోరు పేరుతో నిర్వహించే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలని వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 12వ తేదీన నిర్వహించేఈ కార్యక్రమంపై సోమవారం ఉదయం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన పార్టీ, విద్యార్థి, యువజన విభాగం నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 13 యూనివర్శిటీల నుండి విద్యార్థి నాయకులు, విద్యారంగ ప్రముఖులు పాల్గొన్నఈ కార్యక్రమంలో సజ్జల మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాడాలని అన్నారు. దీనిలో భాగంగా మంగళవారం అన్ని యూనివర్శిటీల లోపలగానీ, బయటగానీ పోస్టర్‌ను ఆవిష్కరణ, 12న ర్యాలీలు చేపట్టాలని సూచించారు. నిరుద్యోగులను, యువతను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రభుత్వ వైఖరిని నిలదీయడమే ప్రధాన అంశంగా ఉండాలని తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ వైసిపి శ్రేణులు కలెక్టర్లకు వినతిత్రాలు సమర్పించాలని తెలిపారు. ఎక్కువమంది విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వైసిపి ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమం కూటమి ప్రభుత్వం లోపాలను ఎత్తిచూపాలని అన్నారు. దీనికి ఇబ్బందులు ఎదురైతే రాష్ట్రస్థాయి నాయకత్వం సహాయ సహకారాలు తీసుకోవాలని విద్యార్థి, యువజన విభాగాల నాయకులకు సూచించారు.

గ్రామంలోని ప్రత్యేక వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

'మన్యం'లో ప్రబలిన డయేరియా

- గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

పార్వతీపురం మన్యం జిల్లా తాళ్లబురిడిలో డయేరియా ప్రబలింది. గత మూడు రోజులుగా వరుసగా 18 కేసులు నమోదు కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు ఆధ్వర్యంలో సోమవారం ఆ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. డోకిశీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని మొత్తం తాళ్లబురిడికి తరలించి గ్రామంలోని వీధులను 12 క్లస్టర్లుగా విభజించారు. క్లస్టర్‌కు ఇద్దరు చొప్పున వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఇద్దరికి మాత్రమే డయేరియా ఉన్నట్లు గుర్తించామని డిఎం అండ్ హెచ్ఒ తెలిపారు. మిగతావన్నీ సాధారణ కేసులని, ప్రస్తుతం డయేరియా అదుపులో ఉందని ఆయన చెప్పారు. ఎవరూ ఆస్పత్రుల్లో చికిత్స పొందడం లేదని తెలిపారు. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో గ్రామంలో జరిగిన సామూహిక భోజనాల కార్యక్రమంలో ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీ వల్ల డయేరియా ప్రబలినట్లు గుర్తించామని చెప్పారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ వేతనదారులు డిహైడ్రేషన్‌కు గురికాకుండా ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బంది సరఫరా చేసిన ఒఆర్ఎస్ ద్రవాన్ని తరచూ తాగుతుండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ విజయ మోహన్, డోకిశిల వైద్యాధికారులు డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ కౌశిక్‌తో పాటు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ.1.95 లక్షల కోట్ల జిఎస్‌టి ఎగవేతలు

ముంబయి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జనవరి కాలంలో రూ.1.95 లక్షల కోట్ల విలువ చేసే వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) ఎగవేతలను గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ తొమ్మిది మాసాల్లో 25,397 ఎగవేత కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ సోమవారం పార్లమెంట్‌కు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో మొత్తంగా 86,711 కేసులను గుర్తించగా.. రూ.6.79 లక్షల కోట్ల ఎగవేతలు జరిగాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐటిసి అత్యధికంగా 13,018 కేసుల్లో రూ.46,472 కోట్లకు సంబంధించిన పన్నులను ఎగవేసినట్లు గుర్తించామన్నారు. 2023-24లో రూ.20,582 కేసుల్లో రూ.2.30 లక్షల కోట్లు, 2022-23లో 1.32 లక్షల కోట్లు, 2021-22లో రూ.73,238 కోట్లు, 2020-21లో రూ.49,384 కోట్ల ఎగవేతలు జరిగాయన్నారు.

'గోవాడ'పై కూటమి వాగ్దానాలు ఏమయ్యాయి?

- ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

రైతులతో మాట్లాడుతున్న బొత్స తదితరులు

ప్రజాశక్తి- చోడవరం (అనకాపల్లి జిల్లా)

చోడవరం సుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతుంటే టిడిపి కూటమి నాయకుల వాగ్దానాలు ఏమయ్యాయని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. అనకాపల్లి జిల్లా చోడవరం సుగర్ ఫ్యాక్టరీని సోమవారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం విలేకర్లతో బొత్స మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫ్యాక్టరీకి రూ.89 కోట్లు ఇచ్చి ఆదుకుందని తెలిపారు.

ప్రస్తుతం ఫ్యాక్టరీలో రోజురోజుకూ క్రషింగ్ అంతరాయం ఏర్పడుతుంటే చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కెఎస్‌ఎన్‌ఎస్ రాజు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ తన వ్యాపార కార్యకలాపాలను ఢిల్లీలో సాగిస్తూ ఈ ప్రాంత రైతుల, కార్మికుల అభివృద్ధిని వదిలేశారని విమర్శించారు. మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, తాము అధికారంలో ఉన్నప్పుడు ఫ్యాక్టరీ మనుగడ కోసం పని చేశామన్నారు. మాజీ మంత్రి. చోడవరం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తానన్న చంద్రబాబు ఉన్న పరిశ్రమలను మూసేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, నాయకులు పుల్లేటి వెంకటేష్, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తున్నందుకే అక్రమ కేసులు, వేధింపులు

- నరసరావుపేట సబ్‌జైలులో వైసిపి కార్యకర్తకు మాజీ మంత్రి విడదల రజిని పరామర్శ

మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నిత్యం దళితులు, వెనుకబడిన తరగతుల వారిని వేధించడమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని మాజీ మంత్రి విడదల రజని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సబ్‌జైలులో ఉన్న చిలకలూరిపేటకు చెందిన సోషల్ మీడియా యాక్టివిస్ట్ దొడ్డా రాకేష్ గాంధీని సోమవారం ఆమె పరామర్శించారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలకు గొంతెత్తే స్వాతంత్ర్యం కూడా లేకుండా చేశారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే సోషల్ మీడియా కార్యకర్తలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఒత్తిడితోనే ఆయన అనుచరుడు బాషా తప్పుడు కేసులు బనాయించాడని ఆరోపించారు. తనపై దాడి చేసి, హతమార్చేందుకు ప్రయత్నించారంటూ, అసభ్య పదజాలంతో దూషించారంటూ రాకేష్ గాంధీ మరో ఇద్దరిపై పోలీసులకు బాషా ఫిర్యాదు చేశాడని తెలిపారు. కానీ ఘటన జరిగిన రోజు రాకేష్, అతని సన్నిహితులు గుంటూరు, హైదరాబాద్‌లో ఉంటే చిలకలూరిపేటలో దాడికి ఎలా యత్నిస్తారని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల మెప్పుకోసం పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారని, దీనిపై పూర్తి ఆధారాలతో న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.

నేటి నుంచి నథింగ్ ఫోన్ (3ఎ) అమ్మకాలు

న్యూఢిల్లీ: లండన్‌కు చెందిన టెక్నాలజీ కంపెనీ నథింగ్ తన నథింగ్ ఫోన్ (3ఎ) అమ్మకాలను మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. ఇవి ఫ్లిప్‌కార్ట్, విజయ్ సేల్స్, క్రోమా సహా అన్ని ప్రముఖ రిటైలర్ స్టోర్స్‌లో లభిస్తాయని ఆ సంస్థ పేర్కొంది. ఫోన్ (3ఎ) ధరను రూ.19,999గా, ఫోన్(3ఎ) ప్రో ధరను రూ.24,999గా నిర్ణయించినట్లు వెల్లడించింది.

పన్నులు తగ్గించమనొద్దు

- పరిశ్రమ వర్గాలతో మంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : పన్నులను తగ్గించాలని పారిశ్రాకవేత్తలు అడుగవద్దని రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి గడ్కరీ మాట్లాడుతూ.. పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి నగదు అవసరం అవుతుందన్నారు. వచ్చే రెండేళ్లలో భారత్‌లో రవాణ వ్యయాలు 9 శాతానికి తగ్గొచ్చన్నారు. జిఎస్‌టి, ఇతర పన్నులు తగ్గించాలని డిమాండ్ చేయకూడదన్నారు. ఒక్కసారి పన్నులు తగ్గిస్తే మరింత డిమాండ్ చేస్తారన్నారు. ఇది మానవ లక్షణం అన్నారు. తాము పన్నులను తగ్గించాలని అనుకుంటున్నామని.. కానీ పన్నులు లేకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయలేదని గడ్కరీ పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు తీసుకొని పేదలకు ప్రయోజనాలు కల్పించడమే ప్రభుత్వ దార్శనికత అని.. ప్రభుత్వానికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో రవాణ ఖర్చు 14-16 శాతంగా ఉందని.. రాబోయే రెండేళ్లలో ఇది 9 శాతానికి తగ్గనుందన్నారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8శాతం ఉండగా.. అమెరికా, యూరోపియన్ దేశాల్లో ఇది 12 శాతంగా ఉందన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా భారత పరిశ్రమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. మూలధన పెట్టుబడిని పెంచడం ద్వారా భారతదేశం మరిన్ని ఉద్యోగాలను సృష్టించబోతుందన్నారు.

మార్కెట్లకు ఆఖర్లో నష్టాలు

- సెన్సెక్స్ 217 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటాయి. సెన్సెక్స్ 74,475 పాయింట్ల వద్ద ప్రారంభమైన సూచీ.. ఓ దశలో 407 పాయింట్లు పెరిగి 74,741 గరిష్టానికి చేరింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకోవడంతో 217 పాయింట్లు కోల్పోయి 74,115కు పడిపోయింది. ఓ దశలో 74,022 కనిష్టాన్ని చవి చూసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 92 పాయింట్లు తగ్గి 22,460 వద్ద ముగిసింది. ఇండుస్‌ఇండ్ బ్యాంక్, జొమాటో, లర్సన్ అండ్ టర్బో, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు పవర్ గ్రిడ్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, ఐటిసి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.1 శాతం చొప్పున నష్టపోయాయి. ఎఫ్ఎంసిజి మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, క్యాపిటల్ గూడ్స్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, పిఎస్‌యు బ్యాంక్ సూచీలు రెండు శాతం వరకు నష్టాపోయాయి. మార్చిలో ఇప్పటి వరకు రూ.15,502 కోట్ల విలువ చేసే ఈక్విటీలను విదేశీ సంస్థాగత మదుపర్లు తరలించుకుపోయారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
kotak
నమోదిత కార్యాలయం : 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ కార్యాలయం : కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 **www.kotak.com**

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేది/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:- తేది : 21-మార్చి-2025, సమయం : ఉ.11.00 గం.లకు, ప్రదేశం : సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్‌ఎపిసి	కక్షీదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN3466202	సుంకర దాసరి మాధవి జయ	ఆం.ప్ర	విజయవాడ	అనంతపురం	506.9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3629593	భార్గవ రావు వప్పంగి	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	205.2	21-03-2025 :తేదిన/తరువాత
GLN3636781	బీరబోయిన ప్రవీణ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	155.4	21-03-2025 :తేదిన/తరువాత
GLN3610125	గల్బారోష్ అయోతుల్లా	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	149.7	21-03-2025 :తేదిన/తరువాత
GLN3607581	దట్ల శ్రీదేవి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	153.8	21-03-2025 :తేదిన/తరువాత
GLN3634162	కాసా భాను సత్య ప్రసాద్	ఆం.ప్ర	విజయవాడ	దానవాయిపేట	96.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3495118	బోండ గోపి	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	101.4	21-03-2025 :తేదిన/తరువాత
GLN3571822	టి. కలై వాణి	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	99.9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3614601	రేపాక సత్యనారాయణ శరణ్	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	99.9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3633123	తాడిమర్రి కృష్ణవేణి	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	131.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3594410	అద్దేపల్లి జతీష్ వర్మ	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	91	21-03-2025 :తేదిన/తరువాత
GLN3434240	చిట్టూరి రామసుందరి	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ 1	101.7	21-03-2025 :తేదిన/తరువాత
GLN3612951	చెరుకూరు మధుసూధనరావు	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రి నగర్	90.7	21-03-2025 :తేదిన/తరువాత
GLN3045265	కుప్ప రఘు	ఆం.ప్ర	విజయవాడ	రామ్ నగర్	97.8	21-03-2025 :తేదిన/తరువాత
GLN3642738	కోట రామాంజనేయులు రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	75	21-03-2025 :తేదిన/తరువాత
GLN3636777	బీరబోయిన ప్రవీణ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	61.5	21-03-2025 :తేదిన/తరువాత
GLN3435540	జి.శ్యామలా కుమారి	ఆం.ప్ర	విజయవాడ	విజయనగరం	61.1	21-03-2025 :తేదిన/తరువాత
GLN3438727	గోసరుపల్లి బాబు	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	53.5	21-03-2025 :తేదిన/తరువాత
GLN3362426	కంచర్ల శ్రీను	ఆం.ప్ర	విజయవాడ	పాలకొల్లు	52.8	21-03-2025 :తేదిన/తరువాత
GLN3391220	కటికి సాయి వెంకటేష్	ఆం.ప్ర	విజయవాడ	తణుకు	53.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3574955	షేక్ మజీద్	ఆం.ప్ర	విజయవాడ	కడప	48.4	21-03-2025 :తేదిన/తరువాత
GLN3141657	షేక్ అబీద్ హుస్సేన్	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	57.02	21-03-2025 :తేదిన/తరువాత
GLN3358617	వెంగల సత్తి శివ రామాంజనేయులు	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	48.1	21-03-2025 :తేదిన/తరువాత
GLN3613649	కొల్లిబోయిన అరుణ	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	41	21-03-2025 :తేదిన/తరువాత
GLN3433308	షేక్ మస్తాన్‌వలి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	46.4	21-03-2025 :తేదిన/తరువాత
GLN3539365	సన్నాల మహేశ్వరరెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	45.8	21-03-2025 :తేదిన/తరువాత
GLN3320549	వై.షేక్ జిలాని బాషా	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	42.5	21-03-2025 :తేదిన/తరువాత
GLN3420784	పుల్ల అరుణ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	52.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3597133	షేక్ సిలార్ జాని బాష	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	34.5	21-03-2025 :తేదిన/తరువాత
GLN3418571	పుట్టూరి వెంకట హరి కృష్ణ వంశీ	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	39.1	21-03-2025 :తేదిన/తరువాత
GLN3615920	మూరంపాటి ఈశ్వరరావు	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	33.9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3575435	తాటికొండ లక్ష్మీ సౌజన్య	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ	32.8	21-03-2025 :తేదిన/తరువాత
GLN3597558	షేక్ సిలార్ జాని బాష	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	30.1	21-03-2025 :తేదిన/తరువాత
GLN3548000	ఏలం తిరుపతి	ఆం.ప్ర	విజయవాడ	విద్యానగర్	30.2	21-03-2025 :తేదిన/తరువాత
GLN3391549	కె.రత్నమ్మ	ఆం.ప్ర	విజయవాడ	కలికిరి	29.7	21-03-2025 :తేదిన/తరువాత
GLN3045270	కుప్ప రఘు	ఆం.ప్ర	విజయవాడ	రామ్ నగర్	38	21-03-2025 :తేదిన/తరువాత
GLN3630960	అనిపెద్ది సౌజన్య కుమార్	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	26.2	21-03-2025 :తేదిన/తరువాత
GLN3218070	అచ్చి వీరాంజనేయులు	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	30.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3519712	శ్యామల జ్యోతి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	26.7	21-03-2025 :తేదిన/తరువాత
GLN3632870	గౌడిపెరు ప్రసన్న కుమార్	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	24.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3611072	పఠాన్ మహమ్మద్ రఫీక్	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	24.9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3408212	కోటపర్తి రమణ	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	22.8	21-03-2025 :తేదిన/తరువాత
GLN3436199	పలిక సురేష్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	22.9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3514944	బలిజ రామంజనేయులు	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	22.6	21-03-2025 :తేదిన/తరువాత
GLN3604329	శ్యామల జ్యోతి	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	22	21-03-2025 :తేదిన/తరువాత
GLN3417194	వినాయకం సుబ్బారావు	ఆం.ప్ర	విజయవాడ	కడప	27.4	21-03-2025 :తేదిన/తరువాత
GLN3610289	షేక్ మహబూబ్ ఎస్దాని	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	21.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3576310	లోచర్ల కనకరాజు	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	21.1	21-03-2025:తేదిన/తరువాత
GLN3609825	రేగన శివకుమార్	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	20.2	21-03-2025 :తేదిన తరువాత
GLN3587150	ఆర్ కె యశోధ	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	20.1	21-03-2025 :తేదిన/తరువాత
GLN3609752	అల్లూరి ప్రశాంత్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	గిద్దలూరు	20.6	21-03-2025 :తేదిన/తరువాత
GLN3552330	కొలికిపాముల రతలు	ఆం.ప్ర	విజయవాడ	ఏలూరు	19.1	21-03-2025 :తేదిన/తరువాత
GLN3627683	ఆవాల గణపతిరావు	ఆం.ప్ర	విజయవాడ	లలితా నగర్	15.47	21-03-2025 :తేదిన/తరువాత
GLN3365728	కలమళ్ల రామ ఓబులరెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	21.2	21-03-2025 :తేదిన/తరువాత
GLN3383422	లోసరి రాజేంద్ర	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	13.2	21-03-2025 :తేదిన/తరువాత
GLN3398304	మహ్మద్ షరీఫ్	ఆం.ప్ర	విజయవాడ	ఎమ్ జి రోడ్డు	10.7	21-03-2025 :తేదిన/తరువాత
GLN3028856	బర్రి జయతేజ	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	11.5	21-03-2025 :తేదిన/తరువాత
GLN3507438	కె. ఈశ్వరయ్య	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	11.5	21-03-2025 :తేదిన/తరువాత
GLN3586592	భీమిరెడ్డి సత్తిబాబు	ఆం.ప్ర	విజయవాడ	రామ్ నగర్	9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3391645	నబుసబ్బిరి జాకిర్ హుస్సేన్	ఆం.ప్ర	విజయవాడ	ప్రొద్దుటూరు	8.3	21-03-2025 :తేదిన/తరువాత
GLN3447043	ఉట్టరాది గోపీకృష్ణ	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	7.6	21-03-2025 :తేదిన/తరువాత
GLN3569995	మామిడిశెట్టి గాయత్రి	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	5.9	21-03-2025 :తేదిన/తరువాత
GLN3542733	ఏలం తిరుపతి	ఆం.ప్ర	విజయవాడ	విద్యానగర్	7.5	21-03-2025 :తేదిన/తరువాత
GLN3499873	చప్పిడి వెంకటేష్	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	5.6	21-03-2025 :తేదిన/తరువాత

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్. ఫోన్-9110330228

సంపాదకీయం

ప్రజారోగ్యానికి ముప్పు

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతున్న వైద్య కళాశాలలకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) నమూనాను వర్తింపజేసే టిడిపి కూటమి ప్రభుత్వ నిర్ణయం ఇప్పటికే మిణుకు మిణుకుమంటున్న ప్రజారోగ్యాన్ని మరింత చీకటిమయం చేస్తుంది. వైద్య విద్యను మరింతగా ప్రైవేటీకరిస్తుంది. ప్రభుత్వ ప్రతిపాదిత 'పిపిపి' మోడల్ ప్రైవేటు, కార్పొరేట్ల లాభాలకు బాగా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మూడు సంవత్సరాల్లో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని గత వైసిపి ప్రభుత్వం తలచింది. కొత్తగా నెలకొల్పబోయే కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టగా, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తీవ్రంగా వ్యతిరేకించింది. తాము అధికారంలోకొస్తే సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ప్రజలు నిజమే కాదా అని నమ్మారు. అధికారంలోకొచ్చాక పి-3 అనడం ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే. సెల్ఫ్‌ఫైనాన్స్ అని వైసిపి సర్కారు వైద్య విద్యార్థుల భవిష్యత్తును పెనం మీదికి నెట్టగా కూటమి ప్రభుత్వం ఏకంగా పొయ్యిలోకి తోసినట్లయింది.

రాష్ట్ర విభజన తర్వాత వైద్య విద్యలోకానీ, వైద్య మౌలిక సదుపాయాల్లోకానీ ఎ.పి. పరిస్థితి తెలంగాణతో పోల్చితే వెనకబాటులో ఉంది. విభజనతో నష్టపోయిన రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య విద్య, సౌకర్యాలు పెరగాలి. నవ్యాంధ్రలో పాలన చేసిన వైసిపి, టిడిపి ఆలోచన ఆ దిశలో లేదు. రాష్ట్రంలో ఆరు వేల వరకు ఎంబిబిఎస్ సీట్లుండగా సగం ప్రైవేటులోనివే. మొత్తం 36 మెడికల్ కాలేజీలు ఉండగా సగం ప్రైవేటువే. స్థానికంగా ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదవాలంటే లక్షలు కుమ్మరించాలి. ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ శూన్యం. రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన మోతుబరుల చేతుల్లో ప్రైవేటు మెడికల్ కాలేజీలున్న నేపథ్యంలో ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఆశించడం శుద్ధ దండగ. అన్నేసి లక్షలతో ప్రైవేటు కాలేజీల్లో సీట్లు కొనలేక వైద్య విద్యపై ఆసక్తి ఉన్న ఔత్సాహిక యువత తమ ఆలోచనను విరమించుకుంటున్నారు. మరికొంత మంది తక్కువ ఖర్చులో మెడిసన్ చేసేందుకు చైనా, ఫిలిప్పైన్స్, ఉక్రెయిన్ తదితర దేశాలకు వలస పోతున్నారు. ఈ పరిస్థితుల్లో కొత్తగా మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతారని విద్యార్థులు ఎంతో ఆశ పడ్డారు. పి-3 మోడల్ అని ప్రభుత్వం వారి ఆశలను అడియాశలు చేసింది.

కూటమి సర్కార్ ప్రకటించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' నినాదం ఐశ్వర్య, ఆరోగ్య, ఆనంద రాష్ట్రాన్ని నిర్మించడం. ప్రజలందరూ ఆరోగ్యవంతులు కావాలంటే ఆ రంగానికి బడ్జెట్‌లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించాలి. జిడిపిలో కనీసం 2.5 శాతం ప్రజారోగ్యానికి ప్రభుత్వాలు ఖర్చు చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఆరోగ్యాంధ్ర చేస్తామంటున్న కూటమి సర్కారు తన బడ్జెట్‌లో ఆరు శాతం ఇవ్వడం కనాకష్టమైపోయింది. చివరికి ఎంత ఖర్చు చేస్తారో తెలీదు. ఆస్పత్రుల్లో మందుల్లేవని అధికార సభ్యులే అసెంబ్లీలో గోల చేశారు. 108, 104 సేవలు, ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవ అరకొరే. డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు వేలాదిగా ఉన్నాయని స్వయాన మంత్రి శాసనసభకు సెలవిచ్చారు. డాక్టర్ పోస్టులకు ఎన్నిసార్లు నోటిఫికేషన్లు ఇచ్చినా రాకపోవడానికి కారణం లక్షలు పోసి ప్రైవేటు కాలేజీల్లో చదివిన వారికి సంపాదన, కెరీర్ పరమావధిగా దేశీయ కార్పొరేట్ ఆస్పత్రులు, విదేశాల బాట పట్టడమే. ప్రతి వెయ్యి మందికీ ఒక క్వాలిఫైడ్ డాక్టర్ ఉండాలని డబ్ల్యుహెచ్ఒ నిర్దేశించింది. తామొచ్చాక ఆ టార్గెట్‌ను దాటేశామంటోంది మోడీ ప్రభుత్వం. నగరాలు, పట్టణాల్లో ఆ నిష్పత్తిలో వైద్యులుండవచ్చునేమో కానీ గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు చాలా చాలా అధమ స్థాయిలో ఉన్నాయనడానికి ఏజెన్సీలో తరచు కనిపించే డోలీ మోతలే నిదర్శనం. ఆరోగ్యం ప్రజల హక్కు. అది సాకారం కావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య సదుపాయాలు పరిపుష్టం కావాలి. ప్రభుత్వ రంగంలోనే వైద్య కాలేజీలు, ఆస్పత్రులు కొనసాగాలి. పి-3, పి-4 నమూనాలు మితిమీరిన చార్జీలు మోది ప్రజల మూలగ పీలుస్తాయి.

మహనీయుల మాట

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి. అందుకే దేవుడి మీద కానీ మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు.

- బి.ఆర్.అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత.

B.R.Ambedkar

రెండు అభివృద్ధి పంథాలు

ఇప్పుడు ఒక పక్క మిగులు ఆహారధాన్యాలు పేరుకుపోవడం, ఇంకోపక్క నిరుద్యోగం పెరిగిపోవడం-ఏక కాలంలో కొనసాగడం అనే అసంబద్ధ పరిస్థితిని అధిగమించాలంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనాన్ని అధిగమించాలి. ఆ పెత్తనం నుండి బైట పడడానికి పెట్టుబడుల రాకపోకలమీద ప్రభుత్వం నియంత్రణలు పెట్టాలి. అటువంటి నియంత్రణలు పెట్టడం అంటే నయా ఉదారవాద వ్యవస్థకు ముగింపు పలకడమే. నయా ఉదారవాద విధానాల సారాంశం పెట్టుబడుల రాకపోకలు ప్రపంచవ్యాప్తంగా ఇష్టారాజ్యంగా కొనసాగడం. దానికి కళ్ళెం వేయడం అంటే నయా ఉదారవాద వ్యవస్థను తిరస్కరించడమే అవుతుంది.

ప్రభాత్ పట్నాయక్

నయా ఉదారవాద విధానాల అమలుకు పూర్వ కాలంలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అభివృద్ధి రేటు ఎంత ఉండేదో అంతకన్నా ఎక్కువ అభివృద్ధి రేటు నయా ఉదారవాద కాలంలో సాధించడం జరిగిందని ఎవరూ చెప్పుకోలేరు. అప్పటికన్నా ఎంతో కొంత తగ్గిందే తప్ప పెరిగింది ఏమీ లేదు. కాని మరోవైపు జిడిపి వృద్ధి రేటు మాత్రం గణనీయంగా పెరిగినట్టు అంచనాలు ఉన్నాయి. కొంతమంది ఆర్థికవేత్తలు ఈ జిడిపి వృద్ధిరేటును ఉన్నదానికన్నా ఎక్కువగా పెంచి చూపించారని వాదిస్తున్నారు. ఏదేమైనా, అంతకు పూర్వపు కాలంలో కన్నా నయా ఉదారవాద కాలంలో జిడిపి వృద్ధిరేటు ఎక్కువగానే ఉందని అంగీకరిద్దాం. 1990 కన్నా ముందు కాలంలో ఆహారధాన్యాల ధరలు నిరంతరం పెరుగుతూ వుండేవి. వాటిని అదుపు చేయడానికి ధరలను నియంత్రించే చర్యలు తీసుకుంటూ వుండేవారు. అంటే ఆ కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి కన్నా వాటికి డిమాండ్ ఎక్కువగా ఉండేదన్నమాట. కాని నయా ఉదారవాద కాలంలో ప్రభుత్వం ప్రతీ ఏడాదీ ఆహారధాన్యాల అదనపు నిల్వలను ఏ విధంగా నిర్వహించాలి అన్న సమస్యను ఎదుర్కొంటూ వస్తోంది. పౌర సరఫరాల వ్యవస్థ ద్వారా పంపిణీ చేసిన ఆహార ధాన్యాల కన్నా ఎక్కువగా ధాన్య సేకరణ జరుగుతూ వస్తోంది. పైగా ఇండియా ఆహారధాన్యాలను ఎగుమతి కూడా చేస్తోంది. 2023-24లో 1040 కోట్ల డాలర్ల విలువైన బియ్యాన్ని ఎగుమతి చేసింది.

ఒకవైపు తలసరి ఆదాయాలు వృద్ధి చెందుతూంటే మరోవైపు ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోవడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? నయా ఉదారవాద సమర్థకులకు ఈ ధోరణి పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడినా, అలా పెరిగిన ఆదాయాన్నంతటినీ ఆహారం కోసమే ఖర్చు చేయరు. కనుక వారి ఆదాయాలతో పోల్చితే ఆహారం కోసం చేసే ఖర్చు శాతం తగ్గుతుంది అని వారు వివరిస్తారు. ఆహార ధాన్యాల మార్కెట్‌లో మిగులు ఉండడం అంటేనే నయా ఉదారవాద వ్యవస్థలో అన్ని తరగతుల ప్రజలూ మెరుగైన జీవితాలను గడుపుతున్నట్టు లెక్క అని వారంటారు.

వాళ్ళు చెప్పే ఈ వాదనకి వాస్తవాలకి ఏ మాత్రమూ సంబంధం లేదు. ఆదాయాలు పెరిగినప్పుడు అందులో ఆహారం కోసం చేసే ఖర్చు శాతం తగ్గవచ్చు కాని ప్రజలు స్వీకరించే ఆహారం పరిమాణం తగ్గిపోదు కదా? ప్రాసెస్డ్ ఫుడ్‌ను, మాంసాహారాన్ని (కోళ్ళకు, పశువులకు పెట్టే మేతతో కలుపుకుని) కూడా పరిగణనలోకి తీసుకుని లెక్కిస్తే అటు గ్రామాల్లో గాని, ఇటు పట్టణాల్లో కాని ప్రజలు తీసుకునే తలసరి ఆహారం యొక్క కేలరీల విలువ తగ్గిపోయింది. 2200 కేలరీల చొప్పున తలసరి కనీస స్థాయిలో ఆహారాన్ని తీసుకోలేకపోయినవారు 1993-94లో 58 శాతం ఉంటే వారు 2017-18 నాటికి 80 శాతానికి చేరుకున్నారు. అంటే వారి ఆదాయాలు కుదించివేయబడ్డాయి.

ఇదే విషయాన్ని ప్రపంచ ఆకలి సూచిక నుండి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వరకూ స్పష్టం చేస్తున్నాయి (ఈ సర్వే ప్రకారం మహిళల్లో రక్తహీనత చాలా ఆందోళనకర స్థాయికి చేరింది).

మన ముందు రెండు రకాల అభివృద్ధి పంథాలు ఉన్నాయి. **మొదటిది:** ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచే విధానం. ఇది నయా ఉదారవాదానికి ముందు అనుసరించిన విధానం. ఈ విధానం అమలులో ఉన్నప్పుడు ప్రజలు కోరిన మేరకు ఆహారధాన్యాలను సరఫరా చేయలేని స్థితి ఉండేది. ఆ కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటు మొత్తం వృద్ధిరేటును ప్రేరేపించగలిగేంత ఎక్కువగా లేదు. ఆహారధాన్యాలకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు పెరిగేవి. అది ద్రవ్యోల్బణానికి దారి తీసేది. వ్యవసాయ రంగంలో వృద్ధిరేటును మొత్తం ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటును ప్రేరేపించగలిగేంత స్థాయిలో పెంచలేకపోవడం ఈ విధానంలో ఉన్న సమస్య. ఈ విధానం అనుసరించిన కాలంలో మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని పిలిచేవారు. ఇక్కడ సమస్య పెట్టుబడి తగినంత లేకపోవడం అనేది కానేకాదు. భూపంపకం సమూలంగా జరగకపోవడమే.

ఇక రెండో అభివృద్ధి విధానం నయా ఉదారవాద విధానం. ప్రస్తుతం అమలు జరుగుతున్నది ఇదే. ఇందులో ఆహారధాన్యాల మిగులు ఉన్నది. ఇక్కడ వృద్ధిరేటు పెరగకపోవడానికి ప్రధాన ఆటంకం ఎగుమతులు పెరగకపోవడమే. అంతర్జాతీయ మార్కెట్‌లోకి తన సరుకులను ఎక్కువగా అమ్ముకోగలిగితే. వీలైతే తక్కిన దేశాల మార్కెట్లను కూడా ఆక్రమించగలిగితే అప్పుడు వృద్ధి రేటు పెరుగుతుంది. ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న పోటీని తట్టుకోడానికి దేశ ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక-వ్యవస్థీకృత మార్పులను అమలు చేస్తేనే ఎగుమతులు పెరుగుతాయి. ఆ మార్పులు శ్రామికుల ఉత్పాదకతను పెంచుతాయి. అందువలన కొత్త ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఏర్పడతాయి. కొత్త అవకాశాల కన్నా అధికంగా ఉద్యోగార్థుల సంఖ్య పెరుగుతుంది. వీరిలో కొత్తగా నిరుద్యోగులుగా వచ్చినవారే గాక, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవస్థీకృత, సాంకేతిక మార్పుల కారణంగా ఉపాధిని కోల్పోయినవారు కూడా ఉంటారు. వారికి అంతవరకూ ప్రభుత్వం నుండి లభించిన మద్దత్తు (నయా ఉదారవాద విధానాల అములకు పూర్వ కాలంలో) ఇప్పుడు లభించనందున వారు దుర్భర దారిద్ర్యానికి నెట్టబడ్డారు. పనులు చేసే వారితో పోల్చితే నిరుద్యోగులు శాతం క్రమంగా పెరిగిపోతూవుంటుంది. అందుచేత శ్రామికుల తలసరి ఆదాయాల వాస్తవ విలువలు పడిపోతూ వుంటాయి. ఇలా ఆదాయాలు కుదించబడిన కారణంగానే ఆహారధాన్యాల నిల్వలు పేరుకుపోతూ వుంటాయి.

ఇక్కడ మనం రెండు నిర్ధారణలకు రావచ్చు. మొదటి అంశం: ఒక దేశ ప్రగతిని నిర్ధారించడానికి ప్రధాన సూచికగా జిడిపిని పరిగణిస్తూవచ్చారు. నిజమైన ప్రజాసంక్షేమం ప్రాతిపదికన దేశ అభివృద్ధిని మదింపు చేయాలంటే ఈ జిడిపి ని అందుకు ప్రమాణంగా తీసుకోవడం మానేయాలి. దాని స్థానంలో ప్రజల తలసరి ఆహార లభ్యతలో వృద్ధిని ప్రమాణంగా తీసుకోవాలి. ఇతర నిత్య జీవితావసర సరుకుల లభ్యతను కూడా ఆ ప్రమాణంలో కలపాలి. నయా ఉదారవాద విధానాల అమలుకు పూర్వ ఉన్న వ్యవస్థకు, నయా ఉదారవాద వ్యవస్థకు-రెండింటికీ ఈ ప్రమాణాన్ని వర్తింపజేయవచ్చు. పాత విధానంలో పెట్టుబడుల రాకపోకలమీద నియంత్రణలు ఉండేవి. ఆ కారణంగా దేశీయ మార్కెట్‌లో వృద్ధి ఎంత సాధ్యపడేదో, అంతమేరకే తలసరి వినియోగం కూడా వృద్ధి జరిగేది. అదే నయా ఉదారవాద వ్యవస్థ వచ్చేసరికి ఇక్కడ పెట్టుబడుల రాకపోకలమీద నియంత్రణలు లేవు. ఉత్పత్తిని పెంచుకోవచ్చు. కాని శ్రామిక ప్రజల వద్ద ఉన్న కొనుగోలు శక్తి చాలా పరిమితంగా ఉన్నందువలన ఇక్కడ వృద్ధిరేటు పరిమితం అవుతోంది.

రెండవ అంశం: ఇక్కడ మార్కెట్‌లో సరుకుల మిగులు ఉంది. కనుక వాటిని వినియోగించే వేగాన్ని పెంచాలి. అందుకు ఉపాధి కల్పనను విస్తరించాలి. అలా ఉపాధి విస్తరించాలంటే అందుకు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచాలి. పెరిగే ప్రభుత్వ వ్యయాన్ని బడ్జెట్‌లో ద్రవ్య లోటును పెంచడం ద్వారా గాని, సంపన్నుల మీద అదనపు పన్నులను విధించడం ద్వారా గాని భర్తీ చేసుకోవచ్చు. శ్రామిక ప్రజానీకం మీద పన్నుల భారాన్ని పెంచితే దానివలన వినిమయం ఆ మేరకు తగ్గిపోతుంది. కాని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి బడ్జెట్ లోటును పెంచడానికి గాని, సంపన్నుల మీద పన్నులను పెంచడానికి కాని ఒప్పుకోదు. అంటే దేశంలో ఉపాధి పెరగకపోడానికి అసలు ఆటంకం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సాగిస్తున్న పెత్తనం. ఇప్పుడు ఒక పక్క మిగులు ఆహారధాన్యాలు పేరుకుపోవడం, ఇంకోపక్క నిరుద్యోగం పెరిగిపోవడం-ఏక కాలంలో కొనసాగడం అనే అసంబద్ధ పరిస్థితిని అధిగమించాలంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనాన్ని అధిగమించాలి. ఆ పెత్తనం నుండి బైట పడడానికి పెట్టుబడుల రాకపోకలమీద ప్రభుత్వం నియంత్రణలు పెట్టాలి. అటువంటి నియంత్రణలు పెట్టడం అంటే నయా ఉదారవాద వ్యవస్థకు ముగింపు పలకడమే. నయా ఉదారవాద విధానాల సారాంశం పెట్టుబడుల రాకపోకలు ప్రపంచవ్యాప్తంగా ఇష్టారాజ్యంగా కొనసాగడం. దానికి కళ్ళెం వేయడం అంటే నయా ఉదారవాద వ్యవస్థను తిరస్కరించడమే అవుతుంది.

దేశ వృద్ధికి ప్రమాణంగా జిడిపి వృద్ధి రేటుకు బదులు ప్రజల వినియోగం వృద్ధి రేటును తీసుకున్నప్పుడు నయా ఉదారవాద విధానం కాలం అంతకు మునుపటి కాలం కన్నా చాలా హీనంగా కనిపిస్తుంది. పైగా ఈ విధానం ఆహారధాన్యాల నిల్వలను కూడా మనల్ని వినియోగించుకోనివ్వకుండా, ప్రజల కడుపులను నింపనివ్వకుండా అడ్డం పడుతోంది. మరోపక్క అదనంగా ఉపాధి కల్పించడానికి కూడా ఆటంకంగా ఉంది. అందుచేత పాత విధానం కన్నా నయా ఉదారవాద విధానం హీనమైనది. అంతే కాదు, అది హేతువిరుద్ధమైనది కూడా.

ఇలా చెప్పడం అంటే మనం మళ్ళీ గతంలో, నయా ఉదారవాద విధానాలకు పూర్వం ఏ విధానాలను అనుసరించామో ఆ విధానాలవైపు మళ్ళమని చెప్పడం కాదు. ఆ పాత విధానంలో వృద్ధిరేటు వ్యవసాయంలో సాధించే వృద్ధిమీద, ఆ రంగంలో ఏర్పడే మిగులు మీద ఆధారపడి వుండేది. ఇప్పుడు ఉపాధి అవకాశాలను పెంచి, వ్యవసాయ ఉత్పత్తులలో వృద్ధిని సాధించే విధంగా ముందడుగు పడితేనే ప్రయోజనం కలుగుతుంది. అది జరగాలంటే భూసంస్కరణలను తీవ్ర స్థాయిలో అమలు చేయాలి. దానితోబాటు ప్రభుత్వం ఆ భూమి యొక్క ఉత్పాదకతను బాగా పెంపొందించే చర్యలు తీసుకోవాలి.

భూ సంస్కరణలు అనగానే కేవలం భూస్వాముల వద్ద కేంద్రీకృతమై ఉన్న భూమిని ముక్కలు చేసి పంచడం అన్న పరిమిత అర్థంలో చూడకూడదు. చాలా విస్తారమైన భూములు ఎప్పటినుండో, స్వాతంత్ర్యానికి పూర్వ కాలం నుండీ కూడా, సరైన ఉత్పాదకతను ఇవ్వగలిగిన పరిస్థితిలో లేవు. దేశంలో ఈ విధంగా ఉన్న విస్తారమైన భూములను కూడా పూర్తి స్థాయి వాడుకలోకి తీసుకువచ్చేలా భూ సంస్కరణలు ఉండాలి. ఇప్పుడు నయా ఉదారవాద విధానంలో ఎగుమతుల వృద్ధి మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి విధానం ఉంది. దానికి బదులు కేవలం ప్రభుత్వ జోక్యంతో జరిగే వృద్ధి మాత్రమే గాక, వ్యవసాయంలో ప్రభుత్వ పర్యవేక్షణలో సాధించే వృద్ధి మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి రావాలి. **(స్వేచ్ఛానుసరణ)**

కవిత్వం

విలువ లేని పలుకు

కొత్త ఎక్కడ?
పలుకు ఎక్కడ!
కొత్త పలుకులోన
విలువ ఎక్కడ?

వలువలు
విప్పుకున్న
నగ్నత్వం !
వళ్లంతా
పులుముకున్న
అహంకారం!!

అక్షరాలకు
దట్టించిన
దాసత్వం!
అణువణువున
నింపుకున్న
అంధకారం!!

నిజాన్ని చూసే
ధైర్య మెక్కడ?
అన్యాయాన్ని తెగనాడే
దమ్మెక్కడ?
పేదల పక్షాన నిలిచే
చొరవెక్కడ?

అల్పత్వానికి అందలం
అసత్యాలకు అగ్రాసనం
బాబు భక్త పరాయణత్వం!
బిజెపి బృందగాన
పరవశత్వం!

పెట్టుబడికి
కట్టుకథకు
తెలుగునాట పుట్టిన
మరో విషపుత్రిక!
ఆంధ్రుల జ్యోతి కాదది
కార్పొరేట్ల కథా కేళికి వేదిక!

- పెన్నార్,
సెల్: 7382168168

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps
@gmail.com

కూటమికి 'జెర్క్' ఇచ్చిన మండలి ఎన్నికలు

ఎం.వి.ఎస్. శర్మ

విశ్లేషణ

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయుల స్థానాల్లో ఖాళీలను భర్తీ చేయడం కోసం ఫిబ్రవరి 27న ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు- ఒక్క తెలుగుదేశం కూటమి మినహా-అన్నీ ప్రత్యక్ష పాత్ర పోషించకుండా దూరంగా ఉన్నాయి. పాలక కూటమి, అందునా తెలుగుదేశం మాత్రం చాలా పట్టుదలగా, పంతంతో ఈ ఎన్నికలు అధికారం కోసం జరిగే సాధారణ ఎన్నికలైనట్టు వ్యవహరించింది. ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, తక్కిన ముఖ్య నేతలు ఈ ఎన్నికలలో గెలుపు తమ ప్రభుత్వ మనుగడకు చాలా కీలకం అయినట్టుగా వ్యవహరించారు. శాసనమండలి ఎన్నికలలో రాజకీయ పార్టీల జోక్యం ఉండరాదన్న నియమం ఏదీ లేదు. అయితే ఈ ఎన్నికలు అధికారంలో ఏ పార్టీ ఉండాలన్నది నిర్ణయించగల ఎన్నికలు కావు. అందునా, ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలు చెరో అయిదూ ఉన్నాయి. వాటి ఓటర్లు ప్రభుత్వం నడుస్తున్న తీరు మీద ఈ ఎన్నికలలో తీర్పునేమీ ఇవ్వరు. తమ తమ ప్రత్యేక సమస్యలను, ఆకాంక్షలను శాసనమండలిలో వ్యక్తం చేయగల ప్రతినిధిని ఎన్నుకోడానికే ప్రాధాన్యతనిస్తారు. శాసనమండలిలో పాలక పార్టీకి మెజారిటీ ఉన్నా, లేకున్నా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ఢోకా ఏమీ లేదు. నిజానికి శాసనమండలిలో సభ్యులు గత 18 సంవత్సరాలుగా అనేక విలువైన సూచనలను, విమర్శలను, సలహాలను ప్రభుత్వానికి ఇస్తూనే వున్నారు. అయితే, గతంలోని ప్రభుత్వాలు గాని, ప్రస్తుత ప్రభుత్వం గాని పెద్దల సభకు తగిన విలువనిచ్చి ఆ సూచనలను గౌరవించి అమలు చేయడానికి పూనుకున్నది లేదు.

తాజా ఎన్నికలలో తెలుగుదేశం మూడు స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించింది. వాటిలో రెండింటిలో పాలక పార్టీ అభ్యర్థులే గెలిచారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల్లో మాత్రం టిడిపి బలపరిచిన అభ్యర్థి ఓడిపోయారు. కాని దానివలన టిడిపి కి ఎటువంటి ఇబ్బందీ కలగకుండా అక్కడ గెలిచిన అభ్యర్థి ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా టిడిపి కండువా కప్పుకుని చంద్రబాబు ఆశ్రయాన్ని పొందారు.

ఎన్నికల ఫలితాల మీద స్పందిస్తూ చంద్రబాబు ఈ ఎన్నికలలో వై.ఎస్.ఆర్.సి.పి కుట్రలు, ఎత్తుగడలు ఎక్కడా పని చేయలేదని, ఆ పార్టీకి విద్యావంతులు మరొకసారి గుణపాఠం చెప్పారని చేసిన ప్రకటన చాలా విచిత్రంగానూ, విడ్డూరంగానూ ఉంది. ఎన్నికల చివరి రోజుల్లో గాని, ఎగ్జిట్ పోల్స్ సందర్భంగా గాని, మీడియా అంతా ఈ ఎన్నికలు పాలక కూటమికి, పిడిఎఫ్ కి మధ్య ప్రధాన పోటీగా జరిగిందని చెప్తూ వచ్చాయి. ఎన్నికలలో వచ్చిన ఓట్లు చూసుకున్నా పోటీ పాలక కూటమికి, పిడిఎఫ్ కి మధ్యే ప్రధానంగా జరిగిందని ధ్రువపడింది. అసలు వై.ఎస్.ఆర్.సి.పి ఈ ఎన్నికల సీన్‌లో లేనే లేదు. ఎక్కడన్నా ఆ పార్టీ నాయకులు పాలక కూటమికి వ్యతిరేకంగా వ్యవహరించి వుండొచ్చు. కాని ఆ విధంగా ఇతర పార్టీల నాయకులు కూడా వ్యవహరించారు. అటువంటప్పుడు చంద్రబాబు అసలు పోటీలోనే లేని వై.ఎస్.ఆర్.సి.పి ని ఎందుకు ప్రధానంగా టార్గెట్ చేశారు?

ఈ ఎన్నికలు రెండు పరస్పరం భిన్నమైన విధానాల మధ్య జరిగాయి.



చంద్రబాబు ప్రభుత్వం చాలా వేగంగా అమలు చేస్తున్న కార్పొరేట్-అనుకూల విధానాలను విమర్శనాత్మకంగా పరిశీలిస్తూ, వాటి ఔచిత్యాన్ని ప్రశ్నించే ధోరణి విద్యావంతులలో వ్యక్తమైంది. ఇంకా కూటమి పాలన ఏడాది కూడా పూర్తి చేసుకోకుండానే ఈ వ్యతిరేకత తలెత్తడం ఇక్కడ ప్రధానాంశం. ఇదే టిడిపి కలవరానికి కారణం. అయితే, ఎన్నికల ఫలితాల నుండి నేర్చుకునే బదులు, ఆ ఫలితాల ప్రాధాన్యతనే కప్పిపుచ్చడానికి, మసిపూసి మారేడుకాయ చేయడానికి వారు పూనుకున్నారు.

కార్పొరేట్-అనుకూల విధానాలు, ధన బలం, కుల రాజకీయాలు, అధికార దుర్వినియోగం, అంతర్లీనంగా మత విద్వేష రాజకీయాల ప్రచారం-ఇవన్నీ పాలక కూటమి వైపు నుండి కనిపించాయి. అందుకు పూర్తి భిన్నంగా, ప్రభుత్వ విద్యా, వైద్య వ్యవస్థల పరిరక్షణ, ఆ వ్యవస్థలలో పని చేస్తున్న సిబ్బంది ప్రయోజనాల పరిరక్షణ, కార్పొరేట్ దోపిడీకి రాష్ట్రం ఏ విధంగా బలి అవుతోందో ఓటర్లకు తెలియజెప్పడం పిడిఎఫ్ వైపు నుండి కనిపించాయి. బలాబలాలు పాలక కూటమికే పూర్తి అనుకూలంగా ఉన్నాయని వేరే చెప్పనక్కరలేదు. కాని, అన్ని ప్రతికూలతలను తట్టుకుని పిడిఎఫ్ అభ్యర్థులు చాలా గణనీయమైన స్థాయిలో ఓట్లు తెచ్చుకున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన జిల్లాల్లో విద్యావంతులు కొందరైనా, విధానాల ప్రాతిపదికన ఆలోచించి ఓటు చేశారు. అలా స్పందించిన విద్యావంతుల సంఖ్య గణనీయంగా, లక్షకు పైగా ఉంది. ఎన్నికలు జరగని జిల్లాల్లోని విద్యావంతులు కూడా ఇదే కోవలో ఆలోచిస్తున్నారని కచ్చితంగా చెప్పవచ్చు. చంద్రబాబు ప్రభుత్వం చాలా వేగంగా అమలు చేస్తున్న కార్పొరేట్-అనుకూల విధానాలను విమర్శనాత్మకంగా పరిశీలిస్తూ, వాటి ఔచిత్యాన్ని ప్రశ్నించే ధోరణి విద్యావంతులలో వ్యక్తమైంది. ఇంకా కూటమి పాలన ఏడాది కూడా పూర్తి చేసుకోకుండానే ఈ వ్యతిరేకత తలెత్తడం ఇక్కడ ప్రధానాంశం. ఇదే టిడిపి కలవరానికి కారణం. అయితే, ఎన్నికల ఫలితాల నుండి నేర్చుకునే బదులు, ఆ ఫలితాల ప్రాధాన్యతనే కప్పిపుచ్చడానికి, మసిపూసి మారేడుకాయ చేయడానికి వారు పూనుకున్నారు.

జగన్‌కు తిరుగు లేదని అనుకుంటున్న రోజుల్లో ఇదే విద్యావంతులు, ఉపాధ్యాయులు విద్యా రంగ సమస్యల మీద అన్ని నిర్బంధాలనూ తోసిరాజని విజయవాడలో లక్షలాదిగా గొంతెత్తి గర్జించారు. దాని ప్రాధాన్యతను అప్పుడు జగన్ గుర్తించలేదు. చంద్రబాబు సైతం ఆనాడు ఆ ఉద్యమానికి మద్దతు పలకలేదు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్‌కు చంద్రబాబు, జగన్ ఇద్దరూ వ్యతిరేకులే. ఇక ఆ విధానాన్ని తెచ్చిందే బిజెపి. అందుచేత రాష్ట్రంలో విద్యావంతులందరూ ఎలుగెత్తి ఘోషించినా, వినిపించనట్టు ఈ ముగ్గురూ నటించారు. అధికారంలో ఆనాడు జగన్ ఉన్నారు కనుక విద్యావంతులలో వ్యక్తమైన వ్యతిరేకత 2024 ఎన్నికలలో టిడిపి కూటమికి బాగా లాభించింది. ఆ సంగతి చంద్రబాబుకూ తెలుసు. అయితే విద్యావంతులు తన పాలనలో నోరెత్తకుండా ఉండాలని, ఒకవేళ నోరెత్తినా, తనకు అనుకూలంగా మాత్రమే నోళ్ళు విప్పాలని చంద్రబాబు బలంగా కోరుకుంటున్నారు. ఒకవేళ పిడిఎఫ్ అభ్యర్థులు గెలిస్తే, అలా గెలిచినవారు ఒక్కరున్నా... శాసనమండలిలో తన విధానాల అడ్డగోలుతనాన్ని గట్టిగా ప్రశ్నిస్తారని, కార్పొరేట్ దోపడీకి రాచబాట వేసే తన విధానాల అమలులో అడుగడుగునా అడ్డం తగులుతారని చంద్రబాబుకు తెలుసు. అందుకే పిడిఎఫ్ ఎట్టి పరిస్థితులలోనూ గెలవకూడదని సర్వశక్తులనూ ఒడ్డారు.

గతంలో శాసనమండలిలో మూడు రాజధానుల బిల్లు విషయంలో జగన్ ఆటలను ముందుకు సాగనివ్వకుండా అడ్డుపడింది పిడిఎఫ్ కూటమేనని చంద్రబాబుకు బాగా తెలుసు. శాసనమండలిలో ఆ బిల్లు ఆమోదం పొందలేదు కనుకనే హైకోర్టులో టిడిపి వేసిన కేసులో అనుకూల తీర్పు వచ్చింది. అది 2024 ఎన్నికల్లో టిడిపికి బాగా ఉపయోగపడింది. జగన్ పాలన పట్ల ప్రజల్లో అంతర్లీనంగా ఉండిన వ్యతిరేకతకు స్పష్టమైన రూపం ఇవ్వడానికి పిడిఎఫ్ శాసనమండలిలోను, ఆ పిడిఎఫ్ వెనుకనున్న వివిధ సంఘాలు ప్రజాక్షేత్రంలోను సాగించిన పోరాటాలే కీలక పాత్ర పోషించాయి. ఆ కాలంలో టిడిపి ప్రజా సమస్యలమీద చేసిన పోరాటం అంటూ ఏదీ లేదు. అయినా, రాష్ట్రంలో ఉన్న రాజకీయ పొందిక ప్రధానంగా రెండు పార్టీల మధ్య చీలిపోయి వుండడం వలన టిడిపికి లాభం చేకూరింది. పిడిఎఫ్ పోషించిన పాత్ర వలన ప్రత్యక్షంగా లాభం పొందినప్పటికీ, పరోక్షంగానైనా ఆ వాస్తవాన్ని ఒప్పుకోడానికి చంద్రబాబు సిద్ధంగా లేరు. నిజాన్ని ఒప్పుకోడానికి నైతిక స్థైర్యం కావాలి కదా!

ఇప్పుడు పిడిఎఫ్ గనుక గెలిస్తే, రాష్ట్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఉద్యమాలకు, పోరాటాలకు బలం అదనంగా తోడవుతుంది. తన విధానాలను ప్రశ్నించేవారు పెరుగుతారు. తన కార్పొరేట్ ఎజండా అమలు ఇరుకున పడుతుంది. అయితే తమ పార్టీ దాడిని పిడిఎఫ్ మీద నేరుగా ఎక్కుపెడితే పిడిఎఫ్ తమ రోజువారీ పాలనలో ప్రధాన సవాలుగా తయారౌతోందని చంద్రబాబు అంగీకరించినట్టవుతుంది. పైగా వైసిపితో పోల్చుకుని తన పార్టీ గొప్పలు ఉన్నవీ, లేనివీ చెప్పుకోడానికి సాధ్యపడుతుంది కాని, పిడిఎఫ్ తో పోల్చి తమ విశిష్టత చెప్పుకోడానికి ఏముంది? గతంలో కాని, ఇప్పుడు కాని చంద్రబాబు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చేసిందేమిటో చెప్పుకునేది ఏమిటి? ఉన్న హక్కులను కాలరాయడం, చట్టాలను ఉల్లంఘించడం తప్ప ఏం చేశారు? విద్యా, వైద్య రంగాలలో ప్రైవేటీకరణ తప్ప ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం ఎప్పుడు చేశారు? తమ పాలక కూటమికి పిడిఎఫ్ ఒక ప్రత్యర్థి అని అంగీకరిస్తే అప్పుడు చంద్రబాబు పిడిఎఫ్ లేవనెత్తే ప్రశ్నలకు స్పందించి సమాధానం చెప్పుకోవలసి వస్తుంది. చెప్పుకోడానికి పాలక కూటమి వద్ద ఏమీ లేదు. విద్యా రంగాన్ని ప్రైవేటీకరించే విధానాలకు స్వస్తి చెప్తామని గాని, కనీసం పాత పెన్షన్ విధానాన్ని మళ్ళీ అమలు చేస్తామని కాని చెప్పగలరా? ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం చేసిన డిఎస్‌సి నియామకాల ఫైలు ఏడాది గడిచాక కూడా ఇంకా ముందుకు ఎందుకు కదలలేదో చెప్పగలరా?

ఇటువంటి విధాన పరమైన విషయాలను వేటినీ వై.ఎస్.ఆర్.సి.పి లేవనెత్తదు. ఎందుకంటే ఆ పార్టీవీ ఇవే విధానాలు, ఇద్దరూ పోటీ పడుతున్నది ప్రజల సేవ విషయంలో కాదు, కార్పొరేట్లకు సేవ చేయడంలో పోటీ పడుతున్నారు. కేంద్రంలోని విద్వేషపూరిత రాజకీయాలకు, మోదానీ దోపిడీకి అండదండలిస్తున్నారు. ఈ ఇద్దర్లో ఎవరు గెలిచినా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి ధోకా లేదు. కాని ప్రజల తరపున అడుగుతున్నది, పోరాడుతున్నది వామపక్ష పార్టీలు. ఆ పార్టీలకు శాసన సభలో ప్రాతినిధ్యం లేకపోవడంతో అసెంబ్లీ కార్పొరేట్ భజనమండలిగా మారిపోయింది. శాసనమండలిలో పిడిఎఫ్ కూడా లేకపోతే అక్కడ కూడా ఇదే భజన చేసుకోవచ్చు. వై.ఎస్.ఆర్.సి.పి కి కూడా ఈ విషయంలో భిన్నమైన అభిప్రాయం ఉందనుకోలేం.

ఎన్నికలలో తమ అభ్యర్థి ఒక స్థానంలో ఓడిపోవడం టిడిపి పాలక కూటమికి మింగుడు పడే విషయం కాదు. అక్కడ గెలిచిన వ్యక్తి మళ్ళీ తమ పంచనే చేరినా దానికి ఏ ప్రాధాన్యతా లేదని కూడా చంద్రబాబుకు తెలుసు. తమ ప్రజా వ్యతిరేక విధానాల లోతుపాతులను ఈ ఎన్నికలు వెలుగులోకి తెచ్చాయని, విద్యావంతులు ఆలోచించడం ప్రారంభించారని కూడా తెలుసు. ఈ ఆలోచనలు ముందుకు సాగితే ఇబ్బంది పడవలసి వస్తుంది కనుక, ఎన్నికల సీన్‌లో ఎక్కడా లేని వై.ఎస్.ఆర్.సి.పి మీద విరుచుకు పడ్డారు. ఇప్పుడు రేగిన విధానపరమైన చర్చను విధాన రహితంగా మార్చాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు ఈ విధంగా వ్యవహరించారు.

ఆలోచనలను రేకెత్తించే విధంగా. ప్రశ్నించేందుకు సమాయత్తం అయ్యే విధంగా, ఉద్యమ స్ఫూర్తిని మరింత ఎక్కువగా ప్రజ్వలింపజేసే విధంగా పిడిఎఫ్ సాగించిన ప్రచారం రాష్ట్రంలోని విద్యావంతుల మెదళ్ళలో కొన్ని భావాల విత్తుల్ని నాటింది. ధన బలం, మీడియా బలం, అధికార బలం వంటివి ఏవీ లేకపోయినా సూటిగా, నేరుగా ఓటర్ల గుండెల్ని తాకేలా ప్రచారం చేయగలిగింది. ఓటర్ల నుండి సానుకూలంగా వచ్చిన స్పందన కూడా గణనీయంగా ఉంది. అందుకే ఇది పిడిఎఫ్‌కు, దానిని బలపరచిన వివిధ సంఘాలకు, వ్యక్తులకు నైతిక విజయం. చంద్రబాబు గుబులు కూడా అందుకే. ★

చైనా, జపాన్ దిగుమతులపై సుంకాలు

న్యూఢిల్లీ : వాటర్ ట్రీట్‌మెంట్ కోసం చైనా, జపాన్ నుంచి దిగుమతి చేసుకుంటున్న రసాయనంపై భారత ప్రభుత్వం డంపింగ్ నిరోధక సుంకాన్ని విధించింది. దీని కింద రాబోయే ఐదు సంవత్సరాల పాటు టన్నుకు 986 డాలర్ల సుంకాన్ని వసూలు చేస్తారు. చైనా, జపాన్ నుంచి తక్కువ ధరకే రసాయనం లభిస్తుండడంతో దేశీయ పరిశ్రమ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో చౌక దిగుమతుల నుంచి దేశీయ పరిశ్రమకు రక్షణ కల్పించడానికి ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. 'ట్రైక్లోరో ఐసోసైయానూరిక్ యాసిడ్' అనే ఈ రసాయనంపై సుంకాన్ని విధించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన దర్యాప్తు విభాగం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్ (డిజిటిఆర్) చేసిన సిఫారసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. చైనా, జపాన్ నుంచి పెద్ద ఎత్తున రసాయనం భారత్‌కు చేరుతోంది. దీనివల్ల దేశీయ పరిశ్రమ వద్ద దాని నిల్వలు భారీగా పేరుకుపోతున్నాయని డిజిటిఆర్ తెలిపింది. ఈ రెండు దేశాలు భారత్‌కు కీలక వాణిజ్య భాగస్వాములు. సుంకం విధించాలని డిజిటిఆర్ సిఫారసు చేసిన మూడు నెలల్లోనే ఆర్థిక మంత్రిత్వ శాఖ దాని అమలుపై నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

మాతృభాషతోనే జ్ఞానం

● కమ్యూనికేషన్‌కు మాత్రమే ఇంగ్లీష్ అవసరం ● నోరి దత్తాత్రేయుడు రచించిన 'మంటాడు టు మ్యాన్ హ్యటన్' గ్రంథావిష్కరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

'మనం తీసుకునే ఆహారమే మెడిసిన్... వంట గది ఫార్మసీ. సరిగ్గా అనుసరిస్తే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంది. కేన్సర్ వస్తే దాన్ని తగ్గించే వైద్యం చేస్తాం. రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కేన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు రచించిన 'మంటాడు టు మ్యాన్ హ్యటన్' గ్రంథావిష్కరణ విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్లో సోమవారం జరిగింది. ఈ గ్రంథాన్ని చంద్రబాబు ఆవిష్కరించి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన మంటాడలో పుట్టి ప్రపంచాన్నే మెప్పించి, ప్రపంచానికే సేవలందించిన దత్తాత్రేయుడు తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన అదృష్టంతో పైకి రాలేదని, ప్రగాఢమైన సంకల్పంతో అంచెలంచెలుగా విశ్వాసంతో ముందుకెళ్లారని వివరించారు. ఎన్‌టిఆర్ ఇదే జిల్లాలో పుట్టి ఇలాంటి వ్యక్తి మళ్లీ సాధారణ కుటుంబంలో పుట్టి ఇతరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఒక్కొక్కరి జీవితం ఒక్కొక్క మలుపు తిరుగుతుందని, దాన్ని అందిపుచ్చుకుంటే ఏ స్థాయికైనా వెళ్లొచ్చని అన్నారు. దత్తాత్రేయుడు వైద్య రంగంలో ఎన్నో అవార్డులు పొందారని, వీటి కంటే వైద్యం చేయించుకున్న వారు పెట్టే దీవెనలే ముఖ్యమని పేర్కొన్నారు. కేన్సర్‌పై ప్రభుత్వం సంపూర్ణ కార్యాచరణను చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఎమ్మెల్సీ బుక్ సెంటర్ అధినేత విజయకుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సౌండ్ ఎక్కువ పెట్టారని సంభాల్ ఇమామ్‌పై క్రిమినల్ కేసు

● మసీదు నుంచి లౌడ్ స్పీకర్ తొలగింపు

న్యూఢిల్లీ : 'అజాన్' సమయంలో నిర్దేశించిన పరిమితి కన్నా సౌండ్ ఎక్కువగా పెట్టారని ఆరోపిస్తూ సంభాల్‌లోని ఒక మసీదు ఇమామ్‌పై ఉత్తరప్రదేశ్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. మసీదు నుంచి లౌడ్ స్పీకర్‌ను తొలగించారు, దాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంభాల్‌లోని చందౌసి ప్రాంతంలోని ఒక మసీదు ఇమామ్ హాఫిజ్ షకీల్ షంసీపై ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చిన ఆదేశాలను ధిక్కరించడం, ప్రజలకు ఇబ్బంది కలిగించడం వంటి అభియోగాలతో క్రిమినల్ కేసు నమోదు చేశారు. మసీదు సమీప ప్రాంతంలో నివసించే వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాకుండా, డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేయడం గమనార్హం. కానిస్టేబుల్ జితేంద్ర కుమార్ తాను పెట్రోలింగ్‌లో ఉన్న సమయంలో మసీదు నుంచి పరిమితికి మించి శబ్దం వస్తున్న విషయాన్ని గుర్తించానని ఫిర్యాదులో తెలిపారు. రంజాన్ ఉపవాసం చేస్తున్న ముస్లింలు హోలీ రోజున రంగులు చల్లుకోవడానికి ఇష్టపడకపోతే బయటకు రావద్దని ఒక సీనియర్ పోలీస్ అధికారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసి విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో ఈ కేసు నమోదు కావడం గమనార్హం. కాగా, ఇలా ఆరోపణలతో ఇమామ్‌లపై కేసులు నమోదు చేయడం ఉత్తరప్రదేశ్ పోలీసులకు ఇదే మొదటిసారి కాదు. పరిమితికి మించి సౌండ్ పెడుతున్నారని జనవరి 17లో ఇద్దరు ఇమామ్‌లపై కేసు నమోదు చేశారు.

కదిరి నరసింహస్వామి కల్యాణోత్సవం

పట్టు వస్త్రాలు సమర్పించిన లోకేష్

ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోవ రోజైన సోమవారం శ్రీదేవి భూదేవి సమేత నరసింహుని కల్యాణ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి మంత్రి లోకేష్, శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి హోదాలో నరసింహునికి పట్టువస్త్రాలు అందజేయాలని లోకేష్‌ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన పట్టు వస్త్రాలు సమర్పించారు. కదిరికి లోకేష్ రావడంతో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు అడుగడుగునా ఆకాంక్షలు విధించారు. దీంతో సాధారణ ప్రజలు కాస్త ఇబ్బంది పడ్డారు.

అమెరికాతో చర్చలకు సిద్ధమే..: ఇరాన్

టెహరాన్ : తమ అణు కార్యక్రమం సైనికీకరణ గురించి మాత్రమే చర్చలు పరిమితం చేసినట్లైతే అమెరికాతో చర్చలు జరిపే అంశాన్ని పరిశీలిస్తామని ఇరాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ యుఎన్ మిషన్ ఎక్స్‌లో ఆదివారం ఒక పోస్టు పెట్టింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని సైనికపరమైన అవసరాలకు ఉపయోగించే అవకాశం వుందా అన్నదే చర్చల లక్ష్యమనుకుంటే దాని గురించి పరిశీలించడానికి సిద్ధమని ఆ పోస్టు పేర్కొంది. ఒబామా హయాంలో సాధించలేనిది, తమ హయాంలో సాధించామని చెప్పుకోవడానికే వారు ఇరాన్ శాంతియుత అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేయాలనుకుంటే అటువంటి చర్చలు ఎప్పుడూ జరగబోవని ఇరాన్ మిషన్ స్పష్టం చేసింది. శనివారం ఇరాన్ మతపెద్ద ఆయతుల్లా అలీ ఖమేని అమెరికాతో చర్చలకు తిరస్కరించారు. ఇరాన్ క్షిపణి కార్యక్రమంపై, ఈ ప్రాంతంలో దాని ప్రభావంపై ఆంక్షలు విధించే ఉద్దేశంతోనే వారు ఆహ్వానించారని ఖమేని విమర్శించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: AT SANGAREDDY
O.S.NO. 475 OF 2023
Between:
Talari Ashok Kumar ... Plaintiff
AND
1. Talari Ramulu and others ... Defendants

NOTICE

To,
1. Krishnamaraju Sangaraju S/o. Venkata Subba Raju, Age about : 60 Yrs, Occ: Private service, R/o.H.No: 2-50, Rachapalle, Koduru, Krishna Districr, Andhra Pradesh.

Sir,
Please take notice that the plaintiff filed the above Suit for declaration of title, mandatory injunction to dismantle the illegal structures raised over the suit schedule property and recovery of possession and consequential injunction against the defendants in respect of agriculture land bearing Sy.No. 15/E2/3 Admg. Ac. 0-01 Gts situated at Patelguda village, Ameenpur Mandal, Sangareddy District. In which the Hon'ble court was pleased to order issue summons to you and the above suit is posted on 17-03-2025 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above suit will be decided in your absence.

(By order of the court)
Sd/-
M. Narsimlu
Advocate
H.No. 12-198/A, Sri Nagar
Patancheru Town and Mandal,
Sangareddy District. 9440477482

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — గవర్నర్‌పేట బ్రాంచి : W 27-18-85 కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) తనుబుధి కనక వెంకట దుర్గాప్రసాద్ (ఋణగ్రహీత), తండ్రి : కన్నయ్య, హెచ్.నెం. 9-41-13, ఆంజనేయ వాగు వీధి, కొత్తపేట, వన్‌టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. **2) శ్రీమతి తనుబుధి లలిత (సహ-ఋణగ్రహీత),** భర్త : తనుబుధి కనక వెంకట దుర్గా ప్రసాద్, హెచ్.నెం. 9-41-13, ఆంజనేయ వాగు వీధి, కొత్తపేట, వన్‌టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.

నేచర్ ఆఫ్ లిమిట్	ఋణం (లక్షల్లో)	ది. 01-03-2025 నాటికి బకాయి మొత్తము (రూ.)
Housing Loan (Loan Account) 014530100007958	Rs. 16,00,000/-	Rs. 3,28,108.36
Property Term Loan (Loan Account) 014530100042988	Rs. 30,00,000/-	Rs. 23,26,068.10
	Total	Rs. 26,54,176.46

ప్రాథమిక హామీ : శ్రీ తనుబుధి కనక వెంకట దుర్గాప్రసాద్ మరియు తనుబుధి లలిత గార్ల పేరిట ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్, కొత్తపేట, మున్సిపల్ వార్డు నెం. 4, రెవిన్యూ వార్డు నెం. 3, బ్లాక్ నెం. 4, ఎన్‌టిఎస్ నెం. 1243, అసిస్‌మెంట్ నెం. 2324 & 2325, కొత్త అసిస్‌మెంట్ నెం. 25039, 25010, డోర్ నెం. 9-41-13 వద్దగల నివాస ఇల్లు. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** యెన్నేటి వరహాలరావు గారి ఆస్తి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **Housing Loan & Property Term Loan ఖాతా క్రింద మా గవర్నర్‌పేట బ్రాంచి** (01451) వద్దనున్న మీ ఋణ బకాయిలను /వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 01-03-2025 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 01-03-2025 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 03-03-2025 **ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ ఈశ్వర్ టొబాకోస్, మేనేజింగ్ పార్టనర్/ఋణగ్రహీత: శ్రీ కంచేటి రమేష్ (మరణించినారు), ఫ్లాట్ నెం. 504, అంజనివిల్లా, 2వ లైన్ ఆంజనేయనగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **2. శ్రీ కంచేటి రమేష్, మేనేజింగ్ పార్టనర్ (తనఖాదారు), చట్టరీత్యా వారసులు: I) శ్రీమతి కంచేటి సుకుమారి,** భర్త: రమేష్, ఫ్లాట్ నెం.504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **II) శ్రీ కంచేటి సూర్య తేజ,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **III). శ్రీ కంచేటి రాఘదేవ్,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజనివిల్లా, 2వ లైన్ ఆంజనేయనగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **3. శ్రీమతి కాంతామణి నాగ మౌనిక, (భాగస్వామి),** ఫ్లాట్ నెం.504, అంజనివిల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **4. శ్రీ కంచేటి రమేష్, మేనేజింగ్ పార్టనర్, (కో-ఆబ్లిగెంట్/హామీదారు) చట్టపరమైన వారసులు: I). శ్రీమతి కంచేటి సుకుమారి,** భర్త: రమేష్, ఫ్లాట్ నెం.504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **II). శ్రీ కంచేటి సూర్య తేజ,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం.504, అంజని విల్లా, 2వ లైన్, ఆంజనేయ నగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006. **III). శ్రీ కంచేటి రాఘదేవ్,** తండ్రి: రమేష్, ఫ్లాట్ నెం. 504, అంజని విల్లా, 2వ లైన్ ఆంజనేయనగర్, జె.కె.సి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరి బ్రాంచి (79170) వారికి శ్రీ కంచేటి రమేష్ (మరణించిన), చట్టపరమైన వారసులు: శ్రీమతి కంచేటి సుకుమారి, భర్త: రమేష్, శ్రీ కంచేటి సూర్య తేజ, తండ్రి: రమేష్ మరియు శ్రీ కంచేటి రాఘదేవ్, తండ్రి: రమేష్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-09-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.07-01-2022 & 28-01-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-09-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆస్తి: ఐటమ్-1: గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల, ప్రభుత్వ వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, 290.40 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీ కంచేటి రమేష్ గారి పేరున కలదు. హద్దులు: **తూర్పు:** పంచాయితీ బజారు, **పడమర:** జి.నరసింహ రావు గారి ఆస్తి, **దక్షిణం:** బి.నరేష్ గారి ఆస్తిలో మిగిలిన స్థలం, **ఉత్తరం:** బి.సీతారామయ్య గారి ఆస్తి, (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2377/2015, తేది: 16-03-2015) స్థలం యొక్క కోఆర్డినేట్స్-16.3335029, 80.3518687

తేది: 05.03.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank — **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	శ్రీనివాసరావు చింతల మరియు ధనలక్ష్మి చింతల/ ప్రొప్రైటర్. శ్రీనివాసరావు చింతల ద్వారా ప్రాతినిధ్యం, హౌ.నం.1-3 కేతనకొండ కృష్ణ ఇబ్రహీంపట్నం-521180/ 068605011921 & 068655000016	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం ఎ.పి., కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామం, కేతనకొండ గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.44 సబ్ డివిజన్ నం.44/2లో ఉన్న మూల్యాంకనం నం.2, బేరింగ్ డో.నం.1-4తో విస్తీర్ణం 267.0 చ.గ.లు. లేదా 223.246 చ.మీ.లు. ప్రస్తుతం చింతల ధనలక్ష్మి, భర్త. శ్రీనివాసరావు ఆధీనం క్రింద ఉన్న డాక్యుమెంట్ నం.1301/2011లో బేరింగ్ హద్దులు (కొలిచే ఏరియా 267 చ.గ.లు. ఉత్తరం : ప్లాట్ నం.68, దక్షిణం : ప్లాట్ నం.70 ఆస్తి, తూర్పు : ఇతరుల స్థలం, పడమర : రోడ్డు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 05 మార్చి, 2025	11.06.2024 Rs. 1,45,83,236/-	కంచికచర్ల మరియు విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : మార్చి 11, 2025, ప్రదేశం : కంచికచర్ల మరియు విజయవాడ **సంతకందారు, అధికృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున**

బహిరంగ ప్రకటన

ICICI Bank — **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

క్రింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ బహిరంగ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారుల పేర్లు (లోన్ అకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
5	శ్రీ. కిషోర్ కొనకళ్ల మరియు శ్రీమతి కొనకళ్ల శిరీష, రుణం ప్రతిపాదన నెం: VJW12030100318 రుణ ఖాతా నెం: VGAVG0000110/ విజయవాడ	కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ, దేవినగర్, ముత్యాలంపాడు గ్రామం రీ–సర్వే నెం.32/2, పాత అసెస్‌మెంట్ నెం.30178/హెచ్95, కొత్త అసిస్ట్ నెం.150270, మున్సిపల్ వార్డ్ నెం.21/4ఏ, ప్రస్తుత మున్సిపల్ వార్డ్ నెం.17, డోర్ నెం.42–2/1–225కి సంబంధించి 150 చ.గ.లలో ఉత్తరం వైపున 75 చ.గ.ల స్థలం. సరిహద్దులు: తూర్పు: అట్లూరి లవ కుమార్ ఆస్తి 12'–3" దక్షిణం: ఏ–షెడ్యూల్ ఆస్తి 55'–0"; పడమర: 33 వెడల్పుఉమ్మడి రోడ్డు 12'–3", ఉత్తరం: తురగ ఇందిర ఆస్తి 55'–0"; పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 75 చ.గ.లు లేదా 62.70 చ.మీ.ల స్థలం, అందులోని భవనంతో కూడినది.	20.09.2024 రూ. 5,22,210/- (రూపాయలు ఐదు లక్షల ఇరవై రెండు వేల రెండు వందల పది మాత్రమే)	07.03.2025
6	శ్రీ కిషోర్ కొనకళ్ల మరియు శ్రీమతి కొనకళ్ల శిరీష, రుణ ప్రతిపాదన నెం: VJW12030100194 రుణ ఖాతా నెం: VGAVG0000046	కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ, దేవినగర్, ముత్యాలంపాడు గ్రామం రీ–సర్వే నెం.32/2, పాత అసెస్‌మెంట్ నెం.30178/హెచ్95, కొత్త అసిస్ట్ నెం.150270, మున్సిపల్ వార్డ్ నెం.21/4ఏ, ప్రస్తుత మున్సిపల్ వార్డ్ నెం.17, డోర్ నెం.42–2/1–225కి సంబంధించి 150 చ.గ.లలో ఉత్తరం వైపున 75 చ.గ.ల స్థలం. సరిహద్దులు: తూర్పు: అట్లూరి లవ కుమార్ ఆస్తి 12'–3" దక్షిణం: ఏ–షెడ్యూల్ ఆస్తి 55'–0"; పడమర:33 వెడల్పు ఉమ్మడి రోడ్డు 12'–3", ఉత్తరం:తురగ ఇందిర ఆస్తి 55'–0", పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 75 చ.గ.లు లేదా 62.70 చ.మీ.ల స్థలం, అందులోని భవనంతో కూడినది.	20.09.2024 రూ. 16,73,742/- (రూపాయలు పదహారు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల నలభై రెండు మాత్రమే)	07.03.2025

తేదీ: 11.03.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

రెండో పాయింట్ వద్ద తవ్వకాలు

- గురుప్రీత్ సింగ్ కుటుంబసభ్యులకు రూ.25 లక్షల సహాయం
- నేటి నుంచి రంగంలోకి రోబోలు : కలెక్టర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండో పాయింట్ వద్ద సోమవారం తవ్వకాలు చేపట్టారు. ఎలాంటి ప్రమాదమూ జరగకుండా రెస్క్యూ సిబ్బంది జాగ్రత్తగా తవ్వకాలు జరుపుతున్నాయి. గురుప్రీత్‌సింగ్ మృతదేహం పక్కనే మరో పాయింట్ దగ్గర తవ్వకాలు చేపట్టారు. టిబిఎం మిషన్ తీస్తే... పై భాగం పడిపోయి రెస్క్యూ టీం మొత్తం ప్రమాదంలో పడుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా టిబిఎం మిషన్‌ను కట్ చేస్తూ.. సిబ్బంది అన్ని జాగ్రతలూ తీసుకుంటోంది. సోమవారం సాయంత్రానికి సహాయక చర్యలు ఓ కొలిక్కి రాకపోతే మంగళవారం నుంచి రోబోల ద్వారా తవ్వకాలు మొదలు పెడతామని కలెక్టర్ చెప్పారు. చనిపోయిన గురుప్రీత్ సింగ్‌కు సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఉన్నతాధికారులు రూ.25 లక్షలు సహాయం అందజేశారు. టన్నెల్ ఆఫీసులో డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్‌పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన క్యాడవర్ డాగ్స్ స్క్వాడ్, సహాయక చర్యల్లో పాల్గొంటున్న విభాగాల అధికారులు హాజరయ్యారు. ఆదివారం జరిగిన సహాయక చర్యలను సమీక్షించి, పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని వెలికి తీసిన సహాయక బృందాలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు.

గాజాకు విద్యుత్ కట్

- ఇజ్రాయిల్ దుశ్చర్య
- ఉప్పునీటిని మంచినీటిగా మార్చే ప్లాంట్‌కు ఆగిన విద్యుత్
- పాలస్తీనా వాసులకు తాగునీటి కష్టాలు

గాజా : కతార్‌లో కాల్పుల విరమణ రెండో దశ ఒప్పందంపై చర్చలు జరగడానికి ముందుగా గాజాకు ఇజ్రాయిల్ విద్యుత్‌ను నిలిపివేసింది. హమాస్ ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. సెంట్రల్, దక్షిణ గాజా ప్రాంతాల్లోని ప్రజలకు తాగు నీరు అందజేసే, కీలకమైన ఉప్పునీటిని మంచినీరుగా మార్చే ప్లాంట్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేయడాన్ని అమానవీయమైన చర్యగా హమాస్ పేర్కొంది. పాలస్తీనియన్లను బ్లాక్‌మెయిల్ చేసేందుకు ఇటువంటి చవకబారు, ఆమోదయోగ్యం కాని ఎత్తుగడలను ఉపయోగించడాన్ని ఖండించింది. పాలస్తీనియన్ల జాతిని నిర్మూలించే దురుద్దేశంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని పాలస్తీనా అథారిటీ విమర్శించింది. గాజాలో మానవతా విపత్తును సృష్టించాలన్న కుట్రలో భాగంగానే ఈ చర్యలన్నీ అమలు చేస్తున్నారని పాలస్తీనా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ప్రతినిధి కూడా తాజా పరిణామాలను ఖండించారు. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగానే ఈ చర్యలకు పాల్పడుతోందని, నీరు, విద్యుత్‌లను వారికి అందకుండా చేయాలని చూస్తోందని హ్యూమన్ రైట్స్ వాచ్ విమర్శించింది.

కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించే లక్ష్యంతో ఈజిప్ట్, కతార్, అమెరికా మధ్యవర్తులుగా దోహాలో చర్చలు ప్రారంభం కావాల్సి వున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు చోటు చేసుకున్నాయి. గాజాకు వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సిందిగా బ్రిటన్, ఇజ్రాయిల్‌ను కోరింది. తాజా వార్తల పట్ల బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని ఆయన తరపు అధికార ప్రతినిధి తెలిపారు. గాజా ప్రజలకు అవసరమైన నిత్యావసరాలు అందకుండా చేయడమనేది అంతర్జాతీయ మానవతా చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చెప్పారు.

పాలస్తీనా విద్యార్థి నేత అరెస్టు

విద్యార్థుల కార్యకలాపాల పట్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పాలస్తీని విద్యార్థి నేత మహ్మద్ ఖలీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమెరికా హోమ్‌ల్యాండ్ భద్రతా విభాగానికి చెందిన ఏజెంట్లు పాలస్తీనా కార్యకర్త, కొలంబియా యూనివర్శిటీ మాజీ విద్యార్థి మహ్మద్ ఖలీల్‌ను శనివారం అరెస్టు చేశారు. న్యూయార్క్ నగరంలోని ఆయన నివాసంలోనే ఈ అరెస్టు జరిగింది. కొలంబియా యూనివర్శిటీలో పాలస్తీనా సంఘీభావ ఉద్యమ కార్యకలాపాల్లో ఖలీల్ క్రియాశీలంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ)లో ఖలీల్‌ను నిర్బంధంలో వుంచారు. అక్కడ నుండి బహుశా ఆయనను తరలించే అవకాశం వుంది. గర్భవతి అయిన ఆయన భార్య చూసేందుకు వెళ్లగా అక్కడ లేరని, ఆయన ఆచూకీ గురించి కూడా వివరాలు తెలియజేయలేదని ఆయన తరపు న్యాయవాది అమీ గ్రీర్ చెప్పారు.

ఎంపి ఇంజనీర్ రషీద్‌కు బెయిల్ తిరస్కరణ

న్యూఢిల్లీ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలకు హాజరుకావడం కోసం బెయిల్ కోరుతూ జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా ఎంపి ఇంజనీర్ రషీద్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు సోమవారం తిరస్కరించింది. అడిషనల్ సెషన్స్ జడ్జి చందర్ జీత్ సింగ్ ఈ బెయిల్ తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజనీర్ రషీద్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటీషన్‌పై ఈ నెల 19న తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపారు. రెగ్యులర్ బెయిల్‌పై ఈ నెల 3నే విచారణ ముగియగా, తీర్పును రిజర్వ్ చేశారు. 2017లో ఉపా చట్టం కింద రషీద్‌ను ఎన్ఐఎ అరెస్టు చేసింది.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

గుజ్జనగుండ్ల శాఖ, బి-62, శ్రీనివాసనగర్ కాలనీ, మెయిన్‌రోడ్, గుజ్జనగుండ్ల, గుంటూరు-522006. ఫోన్: 0863-2255224

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ దిగువ ఉదహరించిన వ్యక్తి మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తులకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయనందున / నోటీసు వారికి చేరక వాపసు వచ్చినందున / నగలు విడిపించుకోలేక పోయినందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలను అనుసరించి **తేది.20-03-2025 గురువారం మ॥ 03.00 గం॥లకు** బ్యాంకు ఆవరణములో బహిరంగముగా వేలము వేయుటకు నిర్ణయించడమైనది. **షరతులు: 1)** నోటీసులు చేరనివారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. **2)** ఈ ప్రకటన ఖర్చు ఇందులో ఉదహరించిన వారే భరించవలెను. **3)** ఎటువంటి కారణము తెలుపకనే వేలము నిలుపుదల చేయుటకు గాని పూర్తి /పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలములో పాల్గొనువారు **రూ.15,000/-** ధరావత్తు చెల్లించవలెను. **5)** వేలము పొందినవారు వెంటనే పూర్తి సొమ్ము చెల్లించి నగలు స్వాధీనం చేసుకోవలెను. లేని యెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. **6)** బిడ్ మొత్తంపై పన్నును చెల్లించాలి.

ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	తూకం గ్రా॥ లో
485695200002183 3	లావు వెంకాయమ్మ, **భర్త: లావు వీరయ్య**, డి.నెం.3-28-26/9, నన్నపనేని కళ్యాణ మండపం వెనుక, కృష్ణా నగర్, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆం.ప్ర-522007	273.00

తేది.10-03-2025 — సం/- బ్రాంచి మేనేజర్, గుజ్జనగుండ్ల శాఖ

కృత్రిమ మేధతో న్యాయవ్యవస్థకు ముప్పే !

- జస్టిస్ గవాయ్ హెచ్చరిక

నైరోబి : కోర్టు తీర్పులను అంచనా వేయడానికి కృత్రిమ మేధస్సును ఒక సాధనంగా ఉపయోగించే ప్రయత్నాల పట్ల సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మానవ భావోద్వేగాలు, నైతిక తార్కికత లేని ఒక యంత్రం చట్టపరమైన వివాదాల సంక్లిష్టతలను, సూక్ష్మ నైపుణ్యాలను నిజంగా గ్రహించగలదా? అని ఆయన ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థలో కృత్రిమ మేధస్సును చొప్పించడమనేది చాలా జాగ్రత్తగా జరగాలని ఆయన వ్యాఖ్యానించారు. అది కేవలం ఒక అదనపు సహాయంగా మాత్రమే వుండాలి తప్ప మానవ మేధస్సును, తీర్పును భర్తీ చేయదని అన్నారు. న్యాయం యొక్క సారం అనేది చాలా తరచుగా నైతిక పరిశీలనలు, సహానుభూతి, సందర్భోచిత అవగాహనలు వంటి పలు అంశాల సమాహారంగా వుంటుందని, అది అన్ని లెక్కలకూ అతీతంగా వుంటుందని అన్నారు. న్యాయవ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించడం అనే అంశంపై నైరోబిలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కెన్యా సుప్రీం కోర్టు ఆహ్వానం మేరకు జస్టిస్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ ఐదు రోజుల పాటు కెన్యాలో పర్యటిస్తున్నారు. లీగల్ పరిశోధనకు ఎఐపై ఆధారపడడం కూడా కొన్ని ఇబ్బందికర పరిస్థితులుకు దారి తీస్తుందన్నారు. దానివల్ల తీవ్రమైన ముప్పులు కూడా ఎదురవుతాయన్నారు. ఎఐతో పెద్ద మొత్తంలో లీగల్ డేటాను పరిశీలించవచ్చని, త్వరగా సమీక్షలు జరపవచ్చని అన్నారు. కానీ, మానవ వివేచనతో మూలాలను పరిశోధించే సామర్థ్యం వుండదని హెచ్చరించారు.

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ఇపిపై సంతకం చేయకపోయినా, త్రిభాషా విధానాన్ని ఆమోదించకపోయినా, తమిళనాడులో పాఠశాల విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.రెండు వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేయబోమని కేంద్ర ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు. డిఎంకె ప్రభుత్వం ఎన్ఇపిపై ఆందోళనలు లేవనెత్తుతుందని, ఆ విధానాన్ని పూర్తిగా నిరాకరిస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు సంబంధించిన నిధులను ఎన్ఇపితో అనుసంధానం చేయకూడదన్నారు. తమ వైఖరిలో మార్పు లేదని, మంత్రి తమను అబద్ధాలకోరులు, అనాగరికులు అని అనడం సిగ్గు చేటని విమర్శించారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడారని, తాము ఏ భాషకూ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ తమను అనాగరికులు అని పిలవడం దారుణమని, దీనిపై తమ నాయకులతో చర్చించి మంత్రిపై ప్రివిలేజ్‌మోషన్ ఇస్తామని తెలిపారు.

తమిళనాడు మూడు భాషల విధానాన్ని అంగీకరించకపోవడంపై సామాజికంగా, రాజకీయంగా ఏకాభిప్రాయం ఉందని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం అన్నారు. హిందీని బలవంతగా రుద్దడాన్ని తమిళనాడు ఎప్పటికీ అంగీకరించదని, రెండు భాషల ఫార్ములానే తాము అంగీకరిస్తామని చెప్పారు. తమిళనాడులో బిజెపి పదేపదే ఓటమి చెందుతుందని, అయినప్పటికీ తమ సెంటిమెంట్లను గౌరవించడానికి ముందుకు రావడంలేదని ఎద్దేవా చేశారు. దక్షిణాది ప్రజలకు సమాన గౌరవం ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. కేంద్ర మంత్రి అసభ్యకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తమిళులను అనాగరికులనడం దారుణమని విమర్శించారు. ఈ పదం భారత దేశం గురించి బిజెపి ప్రభుత్వ ఆలోచనను స్పష్టం చేస్తోందని, ఇది ఖండించతగినదని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా అందరం గొంతెత్తుతామని, తమిళ ప్రజలందరికీ సమాన గౌరవం ఇవ్వాలని తాము కోరుకుంటున్నామని అన్నారు.

దద్దరిల్లిన ఉభయ సభలు

ఓటరు జాబితాపై చర్చ జరగాలి : రాహుల్ గాంధీ

తిరిగి ప్రారంభమైన సభలో జీరో అవర్‌ను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించారు. ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలపై డిఎంకెతో సహా వివిధ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయన్న అంశాన్ని లేవనెత్తారు. దీనిపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఓటరు జాబితాలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని రాహుల్ తెలిపారు.

రాజ్యసభలో ఆందోళన

మరోవైపు, రాజ్యసభలో త్రిభాషా విధానం, డీలిమిటేషన్ అంశాలను ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తాయి. 'డూప్లికేట్' ఓటరు ఐడి కార్డులు, ఓటింగ్ శాతం పెంపునకు అమెరికా నిధులు తదితర అంశాలపై ఇచ్చిన నోటీసులను తిరస్కరించడంతో సభ్యులు వాకౌట్ చేశారు. ఈ అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం చెలరేగింది. ప్రతిపక్షం వాకౌట్‌పై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా విమర్శలు చేశారు. ప్రతిపక్షాలు వాయిదా తీర్మానానికి ముందు నిబంధనలను చదువుకోవాలన్నారు. వాళ్లు ఏమాత్రమూ బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష నేత సహా ప్రతిపక్ష పార్టీ నేతలు రిఫ్రెషింగ్ కోర్సుకు వెళ్లి నిబంధనలను అవగాహన చేసుకోవాలని అన్నారు. పతిరోజూ ప్రతిపక్ష సభ్యులు వాయిదా తీర్మానం ఇస్తుండటం పార్లమెంటరీ వ్యవస్థ ప్రతిష్ఠను తగ్గించడమేనని అన్నారు. నిబంధనల కింద ప్రతి అంశాన్ని చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. దీనిపై ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. వాయిదా తీర్మానం ఇవ్వడం సభ్యుని హక్కు అని అన్నారు. నిబంధనలు మంత్రి చదువుకోవాలని హితవు పలికారు.

సిపిఎం ఎంపి వి.శివదాసన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించిన ఆందోళనలపై చర్చలు జరపాలని డిఎంకెకు చెందిన తిరుచ్చి శివ, పి.విల్లన్, సిపిఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్, సిపిఐ ఎంపీలు సంతోష్ కుమార్, పిపి సునీర్, ఎండిఎంకె ఎంపీ వైకో డిమాండ్ చేశారు. టిఎంసి సభ్యులు సాకేత్ గోఖలే, సాగరికా ఘోష్, కాంగ్రెస్ ఎంపీలు ప్రమోద్ తివారీ, అజయ్ మాకెన్ రాష్ట్రాల్లో బహుళ 'డూప్లికేట్' ఓటరు ఐడి కార్డుల జారీని నియంత్రించడంలో ఎన్నికల కమిషన్ విఫలమవ్వడంపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

స్టాక్ మార్కెట్ సూచీలు నిరంతరం క్షీణించడం వల్ల చిన్న పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టంపై చర్చ జరగాలని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ డిమాండ్ చేయగా, భారతదేశంలో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా నిధులు సమకూరుస్తున్నట్లు ఆ దేశ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై చర్చ జరగాలని ఎస్‌పి ఎంపీ రాంజీ లాల్ సుమన్ డిమాండ్ చేశారు. రూల్ నెంబర్ 267 కింద వివిధ అంశాలపై 12 నోటీసులు వచ్చాయని, వాటిని తిరస్కరిస్తున్నట్లు డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్ ప్రకటించారు. దీంతో ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి.

నోరు అదుపులో పెట్టుకో...

ధర్మేంద్ర ప్రధాన్‌కు ఎంకె స్టాలిన్ హెచ్చరిక

పిఎంశ్రీ పథకం అమలుపై డిఎంకె ప్రభుత్వానికి నిజాయితీ లోపించిందని, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యల పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని కేంద్రమంత్రిని హెచ్చరించారు. ధర్మేంద్ర ప్రధాన్ 'అహంకార చక్రవర్తి' అని, తమిళనాడు ప్రజలంటే ఏమాత్రమూ గౌరవం లేదని, మంత్రి ముందుగా క్రమశిక్షణ నేర్చుకోవాలని హితవు పలికారు. తనను తాను 'కింగ్'గా అనుకుంటూ అహంకారంతో మాట్లాడుతున్న ఆయన నోటిని అదుపులో పెట్టుకోవాలని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ పిఎంశ్రీ స్కీమ్ అమలుకు తాము ముందుకు రాలేమని తమిళనాడు ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పిందని స్టాలిన్ తెలిపారు. నూతన విద్యా విధానం, త్రిభాషా విధానం, పిఎం శ్రీ ఎంఒయులను తమిళనాడు తోసిపుచ్చడంపై ధర్మేంద్ర ప్రధాన్ తనకు రాసిన లేఖను స్టాలిన్ విడుదల చేశారు. డిఎంకె ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అని, నాగపూర్ నుంచి వచ్చే ఆదేశాలకు కట్టుబడే బిజెపి నేతల మాదిరి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రజలను అవమానిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడిన మాటలను ప్రధాని సైతం ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు.

అవినీతిని సహించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. సర్వేలో పాల్గొన్న వారిలో ఇంటర్‌కంటే తక్కువ చదివినవారు 9.05 లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారని వివరించారు. విద్యార్హతలు ఉండి పనిచేసే సామర్థ్యం ఉన్న వారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటివద్దే పనిచేసే అవకాశాలు కల్పించేలా చూడాలని తెలిపారు. వీటితోపాటు మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సేవలపైనా సిఎం సమీక్షించారు. ముఖ్యంగా డిజిటల్ లిటరసీ ట్రైనింగ్ జరగాలని, అన్ని సేవలూ ఆన్‌లైన్లో అందుతున్నాయనే విషయం అందరికీ తెలియాలని అన్నారు. డ్రోన్ సేవలను విస్తృతంగా వినియోగిం చుకునే అంశంపైనా అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. పోలీసు విభాగంలో రాత్రి గస్తీ డ్రోన్ ద్వారా జరిగేలా చూడాలన్నారు.

బిల్లులు చెల్లించకపోతే ఎలా బతుకుతాం

(మొదటి పేజీ తరువాయి)

ఫ్యాక్టరీ వద్ద పడికాపులు కాస్తున్నామని తెలిపారు.

ఫ్యాక్టరీని నడపలేనివారు ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారు? : వి శ్రీనివాసరావు

సహకార రంగంలోని ఒకే ఒక్క సహకార సుగర్ ఫ్యాక్టరీని నడపలేని వారు ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. సుగర్ ఫ్యాక్టరీని లాభాల్లో నడిపించి తమ సమర్థతను ప్రభుత్వం నిరూపించుకోవాలన్నారు. ఫ్యాక్టరీని ఎలా కాజేయాలని అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ ఆలోచించకుండా నిధులు రాబట్టే పనిచేయాలని సూచించారు. మిట్టల్ స్టీల్ కోసం తిరుగుతున్న ఎంపి.... సుగర్ :ఫ్యాక్టరీ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పార్టీలకతీతంగా ఫ్యాక్టరీ పరిరక్షణకు రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీ పరిరక్షణకు జరిగే పోరాటంలో సిపిఎం ముందుంటుందని తెలిపారు. చోడవరం చెరకు యార్డులో రైతులు, ఫ్యాక్టరీలో కార్మికులతో మాట్లాడిన అనంతరం ఫ్యాక్టరీ ఎండి సన్యాసినాయుడును వి.శ్రీనివాసరావు కలిసి రైతుల, కార్మికుల సమస్యలను వివరించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ బకాయిలు చెల్లించి చోడవరం సుగర్ ఫ్యాక్టరీ రైతులను, కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపునకు రూ.35 కోట్లు, ఫ్యాక్టరీ ఆధునీకరణకు రూ.350 కోట్లు ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. చెరకు సరఫరా చేసిన రైతులకు క్రషింగ్ ప్రారంభం నుంచి బిల్లు చెల్లించకపోవడంతో పెట్టుబడులకు అప్పులు చేయాల్సి వస్తోందని తెలిపారు. బయట ట్రేడర్ల కంటే రూపాయి తక్కువ ధరకు పంచదార సరఫరా చేస్తారంటున్న చోడవరం సుగర్ ఫ్యాక్టరీ నుంచి కొనుగోలు చేసేందుకు సివిల్ సప్లయ్ విభాగం ముందుకురావాలని కోరారు. అడ్వాన్స్ కింద ఆ శాఖ కొంత మొత్తం చెల్లిస్తే రైతులకు బకాయిలు తీర్చడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. చోడవరం సహకార చక్కెర ఫ్యాక్టరీకి ప్రోత్సాహకాలు ఇవ్వకుండా, ఉత్పత్తి అయిన పంచదారకు మార్కెట్ సౌకర్యం కల్పించకుండా దుంప నాశనం చేయడానికి పాలకులు కంకణం కట్టుకున్నట్లుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ప్రకారం క్రషింగ్ ఎక్కువ జరగాల్సి ఉండగా, క్రషింగ్ తగ్గిపోతోందని తెలిపారు. ప్రజలందరినీ పెట్టుబడిదారులుగా మార్చుతామన్న చంద్రబాబు... రైతుల ఆధ్వర్యంలోని సహకార ఫ్యాక్టరీపై శీతకన్ను ఎందుకువేస్తున్నారని ప్రశ్నించారు. సుగర్ ఫ్యాక్టరీని కాపాడకుండా గుడ్ గవర్నెన్స్, ఈజ్ ఆఫ్ డూయింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదాలు ఇస్తే ప్రయోజనంలేదన్నారు. ప్రధాని వద్ద పలుకుబడి ఉందని చెప్పుకొనే ఎంపి సిఎం రమేష్... సుగర్ ఫ్యాక్టరీకి నిధులు ఎందుకు రాబెట్టడంలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, ఆర్.శంకర్రావు, జి.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రకటన

మహారాజ శ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జికోర్టు : విజయవాడ
ఐ.ఎ నెం:133/2024
ఇన్ ఐ.ఎ నెం:367/2022
ఇన్ ఓ.ఎస్ నెం: 1153/2022
బిట్వీన్:
సింగల జోసెఫ్.............పిటీషనర్
మరియు
కొమిరిశెట్టి లక్ష్మి మరియు ఇతరులు.
.............రెస్పాండెంట్స్

ఆర్ :2, కొమిరిశెట్టి లక్ష్మి , భర్త వెంకటేశ్వర్లు ,హిందూ, వయస్సు 31సం॥లు అడ్రసు: పాలకొల్లు గ్రామం మరియు మండలం, నరసాపూర్ జిల్లా (వెస్టు గోదావరి జిల్లా ఓల్లు)
ఆర్:6 , పాల కృష్ణ తండ్రి అన్నమయ్య హిందూ, వయస్సు 76సం॥లు, డోర్ నెం:21-8-79ఎ, ముత్యాలంపాడు, విజయవాడ ఎన్.టి.ఆర్ జిల్లా.
ఆర్:7, పి.చింతల విజయదుర్గ, భర్త రామ చంద్రరావు, హిందూ వయస్సు 53సం॥ డోర్ నెం: 21-1-21, సి.ఎస్.ఆర్ రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-3, ఎన్.టి.ఆర్ జిల్లా.
ఆర్:8, షేక్ అబ్దుల్ షుకుర్, తండ్రి: గౌస్ మొహిద్దీన్, ముస్లిం వయసు 51సం॥లు, డోర్ నెం: 20-13-23, గులాబీతోట, సంగడిగుంట, గుంటూరు, గుంటూరు జిల్లా.
ఆర్: 9, పట్నం పద్మావతి, భర్త : చిన్న సుబ్బారావు, హిందూ, వయస్సు 44, సం॥లు, డోర్ నెం: 5-6/1-46ఎ, కుమ్మరి వీధి, చిట్టినగర్, విజయవాడ.
ఆర్:10, కోటి నిర్మల కుమారి, భర్త : నిరేశ్, హిందూ, వయస్సు 40సం॥లు, డోర్ నెం:4-ఎస్ ఎ, జమ్మిచెట్టు బజార్, ప్రసాదంపాడు, విజయవాడ.
ఆర్:12, బల్ల మనోహల, తండ్రి : చంద్రశేఖర్, హిందూ, వయస్సు 51సం॥లు, నాగారం గ్రామం, మామిడికుదురు మండలం, తూర్పు గోదావరి జిల్లా
ఆర్: 13 జుజ్జువరపు సావిత్రి, భర్త: సత్యన్నారాయణ, హిందూ, వయస్సు 66సం॥, డోర్ నెం:2-36, బొళ్ళపాడు విలేజ, ఉయ్యూరు మండలం, కృష్ణాజిల్లా
ఆర్:15, వీరిశెట్టి చిన వెంకటేశ్వర్లు, తండ్రి పెద రాఘవులు, హిందూ వయస్సు 56 సం॥, సాయి బాబా గుడి, దగ్గర, న్యూ అయోధ్య నగర్, విజయవాడ.

పైపేర్కొన బడిన దావా నందు ప్రతివాదులు గా/ రెస్పాండెంట్స్ అయి వున్నారు. కావున తమరు కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టువారి ప్రకటనద్వారా ది.12.03.2025 తారీఖు ఉ.గం.10.30.ని॥ లకు పైన తెలిపిన కోర్టు నందు మీరు గాని, మీ వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. లెనిచో మీ పరోక్షమును సీకరించి కోర్టు వారు ఉత్తర్వులు ను జారీచేయుదురు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
వాయిదా తేది: 12-03-2025
ఇట్లు : -
గోరిపర్తి శ్రీనివాసరావు, బి.కామ్.,ఎల్.ఎల్.యమ్.,
కుక్కల రవితేజ, బి.టెక్, ఎల్.ఎల్.యమ్.,
పి.ఎస్ రాజేష్ కుమార్, బి.కామ్.,ఎల్.ఎల్.యమ్.,
ఎం.శ్రీకాంత్, బి.కామ్ ఎల్.ఎల్.బి., అడ్వకేట్లు
డోర్ నెం:24-9/1-168, రామానగర్, బి.ఆర్.టి.ఎస్ రోడ్డు, విజయవాడ-520003.
సెల్ నెం : 9393931799

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ ఐనేడి శ్రీనివాసరావు (మరణించినారు) (ఋణగ్రహీత), తండ్రి: దైవాదీనం, ఫ్లాట్ నెం: 503, 4వ అంతస్తు, శ్రీ సాయి శోభా అపార్ట్‌మెంట్, గోరంట్ల, కొరెటిపాడు, గుంటూరు. **2. శ్రీ ఐనేడి శ్రీనివాసరావు (తనఖాదారు),** చట్టరీత్య వారసులు: **(1) మిస్.ఐనేడి మౌనిక,** తండ్రి: ఐనేడి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం:503, 4వ అంతస్తు, శ్రీ సాయి శోభా అపార్ట్‌మెంట్, గోరంట్ల, కోరెటిపాడు, గుంటూరు. **(2) శ్రీమతి ఐనేడి అనిత,** భర్త: ఐనేడి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం: 503, 4వ అంతస్తు, శ్రీ సాయి శోభా అపార్ట్‌మెంట్, గోరంట్ల, కోరెటిపాడు, గుంటూరు. **3. మిస్.ఐనేడి మౌనిక (కో-ఆబ్లిగెంట్/హామీదారు/ తనఖాదారు),** తండ్రి: ఐనేడి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం: 503, 4వ అంతస్తు, శ్రీ సాయి శోభా అపార్ట్‌మెంట్, గోరంట్ల, కోరెటిపాడు, గుంటూరు. **4. శ్రీమతి ఐనేడి అనిత (సహ-ఆబ్లిగెంట్/హామీదారు/తనఖాదారు),** భర్త: ఐనేడి శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం:503, 4వ అంతస్తు, శ్రీ సాయి శోభా అపార్ట్‌మెంట్, గోరంట్ల, కోరెటిపాడు, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ ఐనేడి శ్రీనివాసరావు లేట్, చట్టరీత్య వారసులు మిస్. ఐనేడి మౌనిక మరియు శ్రీమతి ఐనేడి అనిత కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.05-02-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆస్తి: షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, కోరెటిపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గోరంట్ల గ్రామంలో డి.నెం.49, ఎకరా 12-66 సెంట్లు మరియు డి.నెం.50/1, ఎకరా 9-55 సెంట్లలలో ఉన్న మొత్తం ఆస్తి, "శ్రీ సాయి శోభ" ఫ్లాట్ నెం.6 మరియు ఫ్లాట్ నెంబర్లు, 7,8,9 లోని 847-77 చ.గ.లకు హద్దులు: **తూర్పు:** కరసాని ముత్యాల రెడ్డి మరియు ఇతరులకు అమ్మబడిన ఆస్తి ఫ్లాట్ నెం.10-70'-0", **దక్షిణం:** కరసాని ముత్యాల రెడ్డి ఇతరులకు అమ్మిన-109-0, **పడమర:** ఫ్లాట్ నెం.6 ఆస్తి లోని భాగం - 70'-0", **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు. **షెడ్యూల్-బి:** మొత్తం 847-77 చ.గ.ల విస్తీర్ణంలో 42-3885 చ.గ.లు లేదా 35-44 చ.మీ.ల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా ఏ షెడ్యూల్ స్థలం మరియు 'శ్రీ సాయి శోభ' యొక్క నాల్గవ అంతస్తులో 1100 చ.అ.ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) ఉన్న ఒక అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్ బేరింగ్ నెం.503తో పాటు, పైన పేర్కొన్న స్థలం వాటా కోసం నిర్మిస్తున్న ఈ స్థలానికి హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.504 మధ్య శూన్యాకాశము, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** రోడ్డును ఆనుకుని ఉన్న శూన్యాకాశము. (సేల్ డీడ్ నెం.4326/2017, తేది. 11-09-2017లో పేర్కొన్న ఆస్తి వివరణ) స్థలం యొక్క కోఆర్డినేట్‌లు-16.337667, 80.435500

తేది: 05.03.2025 — అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ ది ప్రింట్ హౌస్, (ఋణగ్రహీత/ప్రొప్రయిటర్), శ్రీ పిల్లా రాజేష్, తండ్రి: డైమండ్ రాజు, డి.నెం. 6-11-56, 11/2, అరుండల్‌పేట, గుంటూరు-522002, ఏపి. **2. శ్రీ పిల్లా రాజేష్, (ప్రొప్రయిటర్),** తండ్రి: పి.డైమండ్ రాజు, డి.నెం. 4-16-58/ఏ, జ్యోతి నివాస్, కేరాఫ్ జి.ఆనంద రావు, భరత్‌పేట 3వ లైన్, గుంటూరు-522004, ఏపి. **3. శ్రీమతి మీసాల బాంధవి (హామీదారు),** భర్త: శ్రీ పిల్లా రాజేష్, ఏ.ఆర్.టి సెంటర్, ఐ.డి.హెచ్. ఫీవర్ హాస్పిటల్, గుంటూరు-522001, ఏపి. **4. శ్రీమతి పిల్లా నయోమి (హామీదారు / తనఖాదారు),** భర్త: పి. డైమండ్ రాజు, డి.నెం. 6-11-56,11/2, అరుండల్‌పేట, గుంటూరు-522002, ఏపి. **5. శ్రీమతి పిల్లా నయోమి (హామీదారు / తనఖాదారు),** కేరాఫ్: యక్కల మాణిక్యాల రావు, డి.నెం. 294, సాయిబాబా గుడి దగ్గర, సారిపల్లి గ్రామం, గణపవరం మండలం, పశ్చిమ గోదావరి-534201, ఏపి. **6. శ్రీమతి మీసాల బాంధవి (హామీదారు),** భర్త: పిల్లా రాజేష్, డి.నెం. 4-16-58/ఏ, జ్యోతి నివాస్, కేరాఫ్. జి. ఆనంద రావు, భరత్‌పేట 3వ లైన్, గుంటూరు-522004, ఏపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి పిల్లా నయోమి కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.29-06-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.13-05-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.29-06-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆస్తి-1: ఏపి, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, జి.టి.పి. బి-ఈడి కాలేజ్ రోడ్డు, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, ఆర్.ఎస్.నెం.507, ఎల్.పి నెం.52/1992, వార్డు నెం.15, ప్లాట్ నెం.29, కె.జి.ఆర్.ఎల్ గర్ల్స్ హాస్టల్ పక్కన, డోర్.నెం.19-16-117/1లో 260.30 చ.గ.ల విస్తీర్ణంలో భూమి మరియు అందు గల ఆర్.సి.సి రూఫ్ నివాస భవనం శ్రీమతి పిల్లా నయోమి, భర్త: డైమండ్ రాజు గారి పేరున కలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2999/1994, తేది: 30-07-1994). హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.30 స్థలం-18.10 మీటర్లు, **పడమర:** రోడ్డు - 18.10 మీటర్లు, **ఉత్తరం:** రోడ్డు -12.05 మీటర్లు, **దక్షిణం:** ఆర్.ఎస్.నెం.508 లో భూమి-12.05 మీటర్లు.

తేది: 04.03.2025 — అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Bank of India — Relationship beyond banking

విజయవాడ జోనల్ ఆఫీస్
నెం. 31-23-1ఎ, పివిఆర్ కాంప్లెక్స్, 1వ అంతస్తు, బిఎస్ఎన్ఎల్ భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్, 0866-2467777/2467764

అమ్మకం ప్రకటన (తాకట్టు పెట్టిన బంగారు నగల వేలం)

బ్యాంకు ద్వారా పలుమార్లు తెలియజేయడం/నోటీసులు ఇచ్చినప్పటికీ బ్యాంకుకు దిగువ తెలిపిన రుణగ్రహీతలు వారి బకాయిలను తిరిగి చెల్లించలేదని, దిగువ తెలిపిన బంగారం రుణగ్రహీతలు, వారి న్యాయవారసులు, బంగారు ఆభరణాలు/నగలు/నాణేల వ్యాపారంలో ఉన్న వ్యక్తులు మరియు సాధారణ ప్రజానీకం దృష్టికి తేవడమైనది. **26.03.2025**లోగా వారి సంబంధిత బంగారు రుణ ఖాతాల (ఇప్పటి వరకు వడ్డీ మరియు అన్ని వ్యయాలు, ఛార్జీలు/ ఖర్చులు కలుపుకొని) బకాయిలన్నింటిని వారు చెల్లించుటలో విఫలమైనచో రుణగ్రహీత ఖర్చులతో ఇ-వేలం వెబ్‌సైట్ **http://egold.auctiontiger.net** ద్వారా **27.03.2025 మధ్యాహ్నం 12:00 నుండి సాయంత్రం 5:00 వరకు వారు తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే మరియు పున:సంప్రదింపునకు తావులేని ప్రాతిపదికన'** బ్యాంకుచే ఇ-వేలంలో ఉంచబడతాయి. వారి ద్వారా క్లెయిం చేస్తున్న సంబంధిత రుణగ్రహీతలు లేదా వ్యక్తులకు గల ఏదేని అసౌకర్యానికి లేదా నష్టాలకు ఈ బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు మరియు ఇందుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు/ఫిర్యాదులు అనుమతించబడవు. తదుపరి అవసరమైనచో ఏ కారణం తెలుపకనే పైన తెలిపిన వేలం షెడ్యూలు తేది మరియు సమయాన్ని మార్పు చేయు లేదా రద్దు చేయు హక్కు బ్యాంకు కలిగి ఉంది.

క్ర. సం	రుణగ్రహీత పేరు	రుణగ్రహీత ఖాతా	మొత్తం గరిష్ట బరువు (గ్రా॥లలో	మొత్తం నికర బరువు (గ్రా॥లలో	రావలసిన బకాయి మొత్తం	బ్యాంకు ఖాతా వివరములు, ఖాతా పేరు: ఇంటర్మీడియరీ ఇన్‌వర్డ్ ఔట్‌వర్డ్ రిమిటెన్స్ అకౌంట్
బ్రాంచి పేరు: వేదాయపాలెం, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 8328237711 E-mail: vedayapalem.andhrapradesh@bankofindia.co.in						
1	కటకుట వెంకటేశ్వర్లు	565177610012919	297.10	261.20	రూ. 12,72,742.00	బ్రాంచి పేరు: వేదాయపాలెం ఖాతా నెం. 565190200000033 IFSC Code: BKID0005651
2		565177610012920	166.60	150	రూ. 7,63,644.00	
బ్రాంచి పేరు: చెంచుపేట, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 9059929333 E-mail: chenchupeta.visakhapatnam@bankofindia.co.in						
3	కొళ్ళపూడి సరళ	864677610009712	6.00	5.10	రూ. 27,617.00	బ్రాంచి పేరు: చెంచుపేట ఖాతా నెం. 864690200000033 IFSC Code: BKID0008646
బ్రాంచి పేరు: న్యూ బాలాజీ కాలనీ, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 8919168334 E-mail: nbalaji.andhrapradesh@bankofindia.co.in						
4	ఎ. పవిత్ర	869577610012411	19.80	18.00	రూ. 90,243.68	బ్రాంచి పేరు: న్యూ బాలాజీ కాలనీ ఖాతా నెం. 869590200000033 IFSC Code: BKID0008695
బ్రాంచి పేరు: మదనపల్లి, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 8050373390 E-mail: madanapalli.hyderabad@bankofindia.co.in						
5	వెంకటరమణ గోడుగళ్ళం	564677610011587	10.30	8.00	రూ. 33,613.06	బ్రాంచి పేరు: మదనపల్లి ఖాతా నెం. 564690200000033 IFSC Code: BKID0005646
బ్రాంచి పేరు: గుంటూరు, ఫోన్ నెం & ఇ-మెయిల్ ఐడి: మొబైల్: 9786735840 E-mail: guntur.visakhapatnam@bankofindia.co.in						
6	మహమ్మద్ ముక్రం సాదిక్	862077610010594	6.85	5.50	రూ. 28,191.00	బ్రాంచి పేరు: గుంటూరు ఖాతా నెం. 862090200000033 IFSC Code: BKID0008620
7		862077610011020	12.69	10.00	రూ. 55,000.00	

ధరావత్తు మొత్తం: రూ. 10,000/- ఒక్కొక్క బంగారు ప్యాకెట్‌కు — **బిడ్డు పెంపుదల ధర: రూ. 500/-**

వేలం యొక్క షరతులు: జ్యువెల్స్/ఆభరణాల నాణ్యతకు బ్యాంక్ బాధ్యత వహించదు. ఆభరణాలు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" వేలం వేయబడతాయి. బంగారం ఆభరణాలను తాకట్టు పెట్టిన వ్యక్తి మరియు గెలుపొందిన బిడ్డరిదే బాధ్యత. విజయవంతమైన బిడ్డర్ బంగారాన్ని విక్రయించిన తేదీ నుండి 2 పని దినాలలోపు పూర్తి బిడ్ మొత్తాన్ని చెల్లించాలి, లేని పక్షంలో ఏ బ్యాంకు వేలం విక్రయాన్ని రద్దు చేయవచ్చు. వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం వేలంపాట పోర్టల్‌ను ఉద్దేశించిన బిడ్డర్లు సందర్శించవచ్చు. ఎటువంటి కారణం సూచించకుండా షెడ్యూల్ చేయబడిన వేలాన్ని మార్చడానికి/సవరించడానికి/రద్దు చేసే హక్కు బ్యాంక్‌కి ఉంది. బంగారు ఆభరణాల వేలం తర్వాత ఎలాంటి క్లెయిమ్ తీసుకోబడదు. ఏ దశలోనైనా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను అంగీకరించే/తిరస్కరించే హక్కును బ్యాంక్ కలిగి ఉంది మరియు దాని సంపూర్ణ అభీష్టానుసారం విక్రయానికి సంబంధించిన ఏదైనా షరతును మార్చడం, సవరించడం మరియు రద్దు చేయడం. వేలంలో పాల్గొనడం మరియు బిడ్డింగ్ చేయడం అనేది వేలానికి సంబంధించిన నియమ నిబంధనలను బిడ్డర్ అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది మరియు అన్ని పన్నులు మరియు సుంకాలు మరియు ఇతర అదనపు కారకాల గురించి తెలుసు మరియు మినహాయింపు ఎంప్టర్ సూత్రం వర్తిస్తుంది. వేలం సమయంలో అమలులో ఉన్న ఏవైనా సవరణలతో సహా నిబంధనలు మరియు షరతులను బిడ్డర్ జాగ్రత్తగా పరిశీలించినట్లు కూడా ఇది సూచిస్తుంది. బిడ్ వేసిన తర్వాత ఎటువంటి అభ్యంతరం లేదా ఫిర్యాదు స్వీకరించబడదు. ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే నోటీసు యొక్క ఆంగ్ల వెర్షన్ ప్రామాణికమైనదిగా పరిగణించబడుతుంది.

- **సంబంధిత బ్రాంచీలలో బంగారు నగలు/ఆభరణాల యొక్క వేలానికి ముందస్తు తనిఖీ తేదీ & సమయం: 26.03.2025 మధ్యాహ్నం 3:00 నుండి సా. 4:00 గం॥ల వరకు.**
- **అత్యధిక బిడ్డరు బంగారు ఆభరణాల వేలంలో బిడ్ ధరపై 3%** జిఎస్‌టి **చెల్లించాలి.**
- **బయానా మొత్తాన్ని 26.03.2025 సాయంత్రం 4.00 గంటలకు లేదా అంతకు ముందు చెల్లించాలి మరియు కాబోయే బిడ్డర్లు తమ కెవైసి మరియు బయానా వివరాలను 26.03.2025 తేదీకి ముందుగా సంబంధిత శాఖలకు సమర్పించాలి.**

ఆన్‌లైన్ వేలం 27.03.2025 మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు IST ప్రకారం నిర్వహించబడుతుంది. బిడ్డర్‌ని ఉద్దేశించినవారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌ని సంప్రదించాలి. (ఆక్షన్ టైగర్), సంప్రదించండి 9023724780/ 6351896640 లేదా ఇమెయిల్ egold@auctiontiger.net.

తేది: 10.03.2025, ప్రదేశం: విజయవాడ — **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయొద్దు

- పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి
- రైతు రుణ విమోచన చట్టం అమలు చేయండి : వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రసంగిస్తున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించాలని అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, రూ.మూడు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు గుంటూరులోని రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు అధ్యక్షత వహించారు. సభలో శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలని, 65 శాతం ప్రజలు ఆధారపడిన ఈ రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోనూ, దేశవ్యాప్తంగానూ రైతులు ఏడాదిన్నరపాటు చేసిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, అంబాని, అదాని ఒత్తిడి మేరకు మళ్లీ మరో రూపంలో ఈ చట్టాలను అమలు చేయడానికి సన్నద్ధమవుతోందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలులో భాగంగా ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి కనీసం మద్దతు ధర నిర్ణయిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది అన్ని రకాల పంటలకూ కనీస మద్దతు ధరలు లభించడం లేదన్నారు. పంజాబ్‌లో కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం చేశారని, మన రాష్ట్రంలోనూ ఈ విధంగా చేయాలని కోరారు. కేరళ, తెలంగాణ, కర్ణాటకలో రైతులకు కనీసం మద్దతు ధర రాకపోతే ధాన్యానికి బోనస్ ఇస్తున్నారని, మన రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు రూ.14 లక్షల రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లలో రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదని తెలిపారు. 1990లో దేవీలాల్, 2008లో మన్మోహన్‌సింగ్ రైతులకు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో ఎటువంటి ప్రోత్సాహకాలూ ఇవ్వడం లేదన్నారు. మిర్చి ధర పడిపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవడం లేదని తెలిపారు. రెండు మూడు వేల కోట్ల రూపాయలతో పూర్తయ్యే నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకోకుండా భారీ ప్రాజెక్టులు చేపట్టడం కాంట్రాక్టర్లకు మేలు చేకూర్చడమేనని తెలిపారు.

ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, ఎపి రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య,, ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ, నాయకులు ముసలయ్య, కోకో రైతు సంఘం నాయకులు శ్రీనివాసరావు, వివిధ రైతు సంఘాల నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు, చుండూరు రంగారావు, కొల్లా రాజమోహనరావు, ఎం.హరిబాబు, పి.జమలయ్య, వెంకటరెడ్డి, ఆంజనేయులు, ఎం.సూర్యనారాయణ. హనుమారెడ్డి, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ చిష్టి, మెడికల్ రిప్రజంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కుమార్, సలీం తదితరులు ప్రసంగించారు. ప్రజానాట్యమండలి కళాకారులు రైతుల సమస్యలపై పలు గీతాలను ఆలపించారు.

చివరి రోజు నలుగురు

- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసన సభ్యుల కోటాలో ఎంఎల్‌సి ఎన్నికల నామినేషన్లకు చివరి రోజైన సోమవారం నాడు టిడిపి కూటమి తరపునుండి నలుగురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. టిడిపి నుంచి బీద రవిచంద్ర, బి.టి నాయుడు, కావలి గ్రీష్మ, బిజెపి నుంచి సోము వీర్రాజులు తమ నామినేషన్లు సోమవారం దాఖలు చేశారు. జనసేన అభ్యర్థిగా కె.నాగబాబు గత శుక్రవారమే నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. తొలుత టిడిపి అభ్యర్థులు, అనంతరం బిజెపి అభ్యర్థి తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితారాణికి అందచేశారు. మొత్తం ఏడు నామినేషన్లు దాఖలు చేశారు. టిడిపి అభ్యర్థులతో పాటు నామినేషన్ దాఖలు చేయడానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, కె.లలితకుమారి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ అనురాధలు హాజరయ్యారు. బిజెపి అభ్యర్థితో వెంట మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావులు ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఒక్కో స్థానానికి ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేయడంతో కూటమి అభ్యర్థుల ఎన్నిక లాంఛన ప్రాయమే. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసిన అనంతరం ఈ మేరకు అధికారికంగా ప్రకటన చేయనున్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబును అభ్యర్థులు బి.టి నాయుడు, బీద రవిచంద్ర, సోము వీర్రాజులు సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

అత్యుత్తమ కెప్టెన్‌గా రోహిత్

- రెండు ఐసిసి ట్రోఫీలు కైవసం

ముంబయి: భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా నిలిచాడు. రోహిత్ సారథ్యంలో టీమిండియా ఏడాది తిరగకుండానే రెండు ఐసిసి ట్రోఫీలను కైవసం చేసుకున్నాడు. కేవలం ఎనిమిది నెలల్లోనే టీమిండియా రెండో ఐసిసి టైటిల్‌ను నెగ్గింది. రోహిత్ నాయకత్వంలో భారత జట్టు గతేడాది టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. తాజాగా ఐసిసి చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. టోర్నీలో ఐదు వరుస విజయాలతో ట్రోఫీని గెలుచుకుంది. ఈ ట్రోఫీని గెలువడంతో రోహిత్.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ స్పెషల్ క్లబ్‌లో చేరాడు. భారత్‌కు ఒకటి కంటే ఎక్కువ ఐసిసి ట్రోఫీలు అందించిన రెండో కెప్టెన్‌గా ఘనత సాధించాడు. ధోనీ కెప్టెన్సీలో టీమిండియా మూడు ఐసిసి టైటిల్స్‌ను గెలిచింది. సౌరవ్ గంగూలీ, కపిల్ దేవ్ నాయకత్వంలో భారత జట్టు ఒక్కో ఐసిసి టైటిల్‌ను గెలుచుకుంది. ఐసిసి చాంపియన్స్ ట్రోఫీని అందుకున్న మూడో భారత కెప్టెన్ రోహిత్ శర్మ కావడం విశేషం.

పర్సంటేజ్‌లోనూ టాప్‌లోనే...

రోహిత్ 142మ్యాచ్‌ల్లో భారత్‌కు నాయకత్వం వహించగా.. ఇందులో 105 మ్యాచ్‌లను గెలిపించాడు. 33 మ్యాచుల్లో ఓటమిపాలైంది. రోహిత్ విన్నింగ్ పర్సంటేజ్ 73.94శాతంగా ఉంది. ఏ కెప్టెన్‌తో పోల్చినా ఇదే అత్యుత్తమం. రోహిత్ తర్వాత రికీ పాంటింగ్ 324 మ్యాచుల్లో ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గా వ్యవహరించి... 220 మ్యాచ్‌లను గెలిపించి, 77 మ్యాచ్‌లను ఓటమిని చవిచూశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా పాంటింగ్ విన్నింగ్ పర్సంటేజ్ 67.90గా ఉంది. ఆ తర్వాత స్టీవ్ వా నాయకత్వంలో ఆస్ట్రేలియా 163 మ్యాచుల్లో 108 విజయాలు నమోదు చేయగా.. 44 మ్యాచుల్లో ఓడిపోయింది. విజయశాతం 66.25శాతంగా ఉంది. విరాట్ కోహ్లీ నాయకత్వంలో 213 మ్యాచులు భారత్ 137 మ్యాచుల్లో గెలిచింది. 60 మ్యాచుల్లో ఓడగా.. విజయశాతం 64గా నమోదైంది.

ఛాంపియన్స్ ట్రోఫీ ఉత్తమ జట్టులో కోహ్లీ సహా ఆరుగురికి చోటు

ఛాంపియన్స్ ట్రోఫీ-2025 అత్యుత్తమ ఆటగాళ్లతో కూడిన జట్టును అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించింది. ఈ జట్టులో టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ సహా ఆరుగురు భారత ఆటగాళ్లకు చోటు దక్కింది. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌కు టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ కెప్టెన్సీగా ఎంపికయ్యాడు. భారత ఆటగాడు కేఎల్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా, న్యూజిలాండ్ ఓపెనర్ రచిన్ రవీంద్ర, అఫ్ఘనిస్థాన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్‌లకు ఈ టీమ్‌లో ఓపెనర్లుగా స్థానం కల్పించింది. వన్ డౌన్‌లో విరాట్ కోహ్లీ, సెకండ్ డౌన్‌లో శ్రేయాస్ అయ్యర్ చోటు దక్కించుకున్నారు. కేఎల్ రాహుల్, న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్, అఫ్ఘనిస్థాన్ ప్లేయర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్, కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌లను మిడిల్ ఆర్డర్‌లో ఉండగా... బౌలర్ల కోటాలో మహ్మద్ షమీ, మ్యాట్ హెన్రీ, వరుణ్ చక్రవర్తిలకు చోటు కల్పించింది. భారత్‌కే చెందిన మరో బౌలర్ అక్షర్ పటేల్‌ను 12వ ఆటగాడిగా సెలెక్ట్ చేసింది. టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లోని మొత్తం 12మంది ఆటగాళ్లలో ఆరుగురు ఇండియన్స్, నలుగురు కివీస్ ఆటగాళ్లు, ఇద్దరు అఫ్ఘానిస్థానీ ప్లేయర్స్ ఉన్నారు.

జట్టు : సాంట్నర్ (కెప్టెన్) (న్యూజిలాండ్), రచిన్ రవీంద్ర(న్యూజిలాండ్) ఇబ్రహీం జద్రాన్ (అఫ్ఘనిస్థాన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్ (న్యూజిలాండ్), అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (అఫ్ఘనిస్థాన్), మహ్మద్ షమీ(భారత్), మ్యాట్ హెన్రీ (న్యూజిలాండ్), వరుణ్ చక్రవర్తి(భారత్), అక్షర్ పటేల్(భారత్) 12వ ఆటగాడు.

అదరగొట్టిన హర్మన్

- గుజరాత్‌పై ముంబయి ఇండియన్స్ గెలుపు

ముంబయి: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో ముంబయి ఇండియన్స్ మరో విజయాన్ని సొంతం చేసుకుంది. సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబయి జట్టు 9పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్‌పై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 179పరుగులు చేయగా.. అనంతరం గుజరాత్‌ను నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 170పరుగులకే పరిమితం చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు లభించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయికి శుభారంభం దక్కలేదు. మాథ్యూస్(27) రాణించినా.. అమేలియా కెర్(5) నిరాశపరిచారు. దీంతో ముంబయి జట్టు 46పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. స్కీవర్-కెప్టెన్ హర్మన్ కలిసి 3వ వికెట్‌కు 59 పరుగులు జోడించారు. వీరిద్దరి భాగస్వామ్యంలోనే ముంబయి స్కోర్‌బోర్డు పరుగెత్తింది. నేడు జరిగే చివరి లీగ్‌లో ముంబయి గెలిస్తే నేరుగా ఫైనల్‌కు చేరనుంది.

మహిళల ప్రిమియర్ లీగ్ పాయింట్ల పట్టిక

జట్లు	ఆ	గె	ఓ	పా	నె.ర.
ఢిల్లీ క్యాపిటల్స్	8	5	3	10	+0.48
ముంబయి	7	5	2	10	+0.29
గుజరాత్ జెయింట్స్	8	4	4	8	+0.22
యుపి వారియర్స్	8	3	5	6	-0.62
బెంగళూరు	7	2	4	4	-0.30

కామన్వెల్త్ గేమ్స్ పేరు మార్పు

లండన్: 'ది కామన్‌వెల్త్ గేమ్స్ ఫెడరేషన్(సిజిఎఫ్)' సోమవారం తన పేరును మార్చుకుంది. 'కామన్‌వెల్త్ స్పోర్ట్'గా కొత్త పేరు పెట్టుకుంది. మార్చి 10న కామన్‌వెల్త్ డేను పురస్కరించుకుని ఈ పేరు మార్పు ప్రకటన చేసింది. అదేవిధంగా కామన్‌వెల్త్ గేమ్స్ పరిపాలనా విభాగం పేరును 'స్పోర్ట్స్ ఫెడరేషన్‌ను స్పోర్ట్స్ మూవ్‌మెంట్'గా మార్చారు. 'కామన్‌వెల్త్ స్పోర్ట్' అనే బ్రాండ్ నేమ్ బలంగా ఉందని కామన్‌వెల్త్ స్పోర్ట్ సీఈవో కాటీ శాడ్లెయిర్ చెప్పారు. కామన్‌వెల్త్ గేమ్స్ ఫెడరేషన్ అనేది ఇకపై కేవలం లీగల్ ఎంటిటీగా మాత్రమే ఉండనుందని అన్నారు. కాగా, 2026లో గ్లాస్గోలో జరగనున్న కామన్‌వెల్త్ గేమ్స్‌కు సంబంధించిన కింగ్స్ బాటన్ రిలేను కామన్‌వెల్త్ స్పోర్ట్ చీఫ్ అయిన కింగ్ చార్లెస్ ప్రారంభించారు. కామన్‌వెల్త్ డే సందర్భంగా బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో సోమవారం ఈ రిలే మొదలైంది.



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68